@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మీ మన వార్త
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సంపుటి : 2
సంచిక : 260
గురువారం 8 అక్టోబర్ 2026
పేజీలు : 8 వెల : 5/-
SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

మీ వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

## కోట్లాది మంది భారతీయుల విశ్వాసమే నా అతిపెద్ద బలం

- ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు
- 'సేవే లక్ష్యంగా స్వయంసేవకులు'
- తాను ఎప్పుడూ ఒంటరిగా భావించలేదు
- దేశ సాంస్కృతిక ఆత్మను కాపాడుతూ, భారత్‌కు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న అనేక మంది స్వయంసేవకులు, కార్యకర్తలు తనకు అండగా ఉన్నారు.
- ఒకప్పుడు మనకు ఉగ్రవాదం పెనుముప్పుగా ఉండేది
- ఇప్పుడు భారత్ అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు పెడుతోంది



## ఎన్నికల కమిషనర్ల నియామకాల తీర్పు రికాల్‌పై పిటిషన్



- స్వీకరించిన సుప్రీంకోర్టు
- ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంపై సుప్రీంకోర్టులో మరో కీలక మలుపు
- నాటి తీర్పును వెనక్కి తీసుకోవాలంటూ పిటిషన్ దాఖలైంది
- పిటిషన్‌ను పరిశీలిస్తామని ప్రధాన న్యాయమూర్తి వెల్లడి



## త్వరలో డీపీఆర్

- గోదావరి డెల్టాలో రూ.13.4 కోట్లతో లైడార్ సర్వే పూర్తి
- గోదావరి డెల్టా ఆధునీకరణ, శాశ్వత ముంపు సమస్య పరిష్కారంపై మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులతో సమీక్షించారు.
- రూ.13.4 కోట్లతో నిర్వహించిన లైడార్ సర్వే ఆధారంగా డీపీఆర్ సిద్ధం
- రూపొందుతున్న సమగ్ర ప్రాజెక్టు నివేదిక
- అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు చర్యలు

**అమరావతి**

గోదావరి డెల్టా ప్రాంతంలో ఏటా వస్తున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధునీకరణ పనులకు పకడ్బందీ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులు, సాంకేతిక నిపుణులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.13 కోట్ల 40 లక్షల భారీ వ్యయంతో - మిగతా3లో

## మీడియాకు స్పష్టంగా వివరించాలి



- ప్రజల మాట వింటేనే ఎక్కువకాలం జనంలో ఉంటారు
- కేబినెట్ భేటీ అనంతరం చంద్రబాబు, మంత్రులతో పలు అంశాలపై చర్చలు
- జగనన్న కాలనీల్లో ఖాళీ ప్లాట్లు ఉంటే ఇతరులకు కేటాయించాలని సీఎం ఆదేశించారు
- కర్మయోగి కార్యక్రమంలో భాగంగా సిబ్బందికి మంత్రులు శిక్షణ ఇవ్వాలని

**అమరావతి**

సచివాలయంలో మంత్రివర్గ భేటీ అనంతరం తాజా పరిమాణాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. జగనన్న కాలనీల్లో ఖాళీగా ఉన్న ప్లాట్లకు ఇక కొత్త కేటాయింపులు, లబ్ధిదారులకు మరింత వెసులుబాటు కల్పించేలా కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఇల్లు కట్టుకునేందుకు ఆసక్తి ఉన్నవారికి ప్లాట్లు ఇవ్వాలని చెప్పారు. ప్లాట్లు దక్కిన వారు తమకు అక్కర్లేదంటే మరో ప్రాంతంలో - మిగతా3లో



## ఎంపీలను కొడతారా
## ఇక్కడి నుంచి కదిలేదే లేదు

- నేలపై పడుకొని ప్రియాంక గాంధీ నిరసన
- జంతర్ మంతర్‌వైపు వెళ్తున్న ఇండియా కూటమి ఎంపీలను అడ్డుకున్న ఢిల్లీ పోలీసులు
- నేలపై పడుకొని నిరసన తెలిపిన ప్రియాంక గాంధీ
- పోలీసులు తనను గాయపరిచి కింద పడేశారని ఆగ్రహం!



## యూపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఆరాధన మిశ్రా..

- బ్రాహ్మణ ఓట్లపై కాంగ్రెస్ గురి
- యూపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బ్రాహ్మణ నేత ఆరాధన మిశ్రా నియామకం
- బ్రాహ్మణ ఓటర్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ పాత వ్యూహం
- 2017లోనూ ప్రశాంత్ కిశోర్ సలహాతో ఇదే ప్రయోగం విఫలం

## డ్రగ్స్‌పై యుద్ధం..

- సమష్టిగా కదులుదామన్న మంత్రి లోకేశ్
- ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు కార్యాచరణ
- 'ఆపరేషన్ చైతన్యం', 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమాల విస్తరణకు ఆదేశం
- డ్రగ్స్ నివారణపై సమన్వయం కోసం త్వరలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్
- అవగాహన కల్పించేందుకు మంత్రుల బృందం క్షేత్రస్థాయి పర్యటనలు
- గంజాయి రవాణాపై ఉక్కుపాదం, సరిహద్దుల్లో నిఘా పటిష్టం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం తన కార్యాచరణను ముమ్మరం చేసింది. డ్రగ్స్ నిర్మూలనపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఉండవల్లిలో జరిగిన మంత్రుల బృందం సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ లక్ష్యాన్ని సాధించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మంత్రుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించాలని - మిగతా3లో

## ఓటర్ల జాబితాపై ప్రత్యేక డ్రైవ్



- 'అనర్హులను తొలగించడమే లక్ష్యం'
- సర్ ప్రక్రియలో ఓటర్ల జాబితా నుంచి అనర్హులుగా గుర్తించినవారిని గురువారం నుంచి బీఎల్ఓలు బూత్ స్థాయిలో పరిశీలన చేయనున్నారు.
- ఈ మేరకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.
- నేటి నుంచి సర్ ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సీఈవో నిర్ణయం

**అమరావతి**

ఏపీలో సర్' ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి అనర్హులుగా గుర్తించినవారిని నేడు (గురువారం) నుంచి బీఎల్‌ఓలు బూత్ స్థాయిలో పరిశీలన చేయనున్నారు. ఈ మేరకు నేటి నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధాన అధికారి వివేక్‌యాదవ్ వెల్లడించారు. ప్రతి అర్హతగల ఓటర్‌ను చేర్చి, ఓటర్ల జాబితాలో అనర్హుల నమోదులు ఏవీ మిగిలిపోకుండా చూడాలన్న భారత ఎన్నికల సంఘం లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ప్రత్యేక విస్తృత సవరణ, 2026 కింద జరిగిన గణన దశలో, బీఎల్‌ఓలు 15 జూన్ నుంచి 24 - మిగతా3లో



## ఢిల్లీలో కుప్పకూలిన 5 అంతస్తుల భవనం

- గర్భిణి, చిన్నారితో సహా ముగ్గురు మృతి
- సీమాపురిలో భవనం కుప్పకూలిన ఘటనలో ముగ్గురు మృతి
- మరో ఎనిమిది మందికి గాయాలు

# కోట్లాది మంది భారతీయుల విశ్వాసమే నా అతిపెద్ద బలం

25 ఏళ్లుగా నిరంతర ప్రజాసేవ అందిస్తానని అప్పుడు ఊహించలేద ప్రధాని మోదీ అన్నారు. ప్రజా ఆశీర్వాద బలమే తనను ఇంతకాలం నడిపించిందని పేర్కొన్నారు. ప్రజలు అందించిన నిరంతర ఆశీస్సులు, విశ్వాసం వల్లే తాను ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆశీస్సులు అందించిన దేశ ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని మోదీ అన్నారు. ప్రజలు, భగవంతుడి ఆశీస్సులతో దేశానికి మరింత సేవ చేస్తానన్నారు. ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల నిరంతర ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తన రాజకీయ ప్రయాణాన్ని, ప్రజలతో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.



### 2001లో గుజరాత్ సీఎంగా తొలి అడుగు

2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేసిన రోజులను ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. అప్పటివరకు ఎన్నుకోబడిన పదవిలో పనిచేసిన అనుభవం తనకు లేకపోయినా, ప్రజా జీవితంలో కీలక బాధ్యతలు చేపట్టాల్సి వచ్చిందని చెప్పారు. అప్పట్లో 25 ఏళ్ల పాటు ప్రభుత్వాధినేతగా కొనసాగుతానని తాను ఊహించలేదని మోదీ తెలిపారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా వరుసగా పలు పర్యాయాలు పనిచేసిన తర్వాత 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి వరుసగా మూడు పర్యాయాలు దేశ ప్రధానిగా కొనసాగుతున్నారు. తన రాజకీయ ప్రస్థానంలో సాధించిన ప్రతి విజయానికి ప్రధాన కారణం ప్రజలేనని స్పష్టం చేశారు. తాను ప్రస్తుతం ఏ స్థాయిలో ఉన్నా, అందులో కోట్లాది భారతీయుల విశ్వాసం కీలక పాత్ర పోషించిందన్నారు. పార్టీ కోసం కష్టపడిన లక్షలాది కార్యకర్తల శ్రమ కూడా తనకు ఎంతో బలాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని పాలనకు మార్గదర్శకంగా తీసుకుని ముందుకు సాగినట్లు తెలిపారు.

### 'ప్రతి అనుభవం ఓ పాఠమే'

25 ఏళ్ల ప్రస్థానాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే తనలో మొదట కలిగే భావన కృతజ్ఞతేనని ప్రధాని అన్నారు. తన జీవితంలో ఎదురైన ప్రతి వ్యక్తి, ప్రతి సంఘటన ఏదో ఒక విషయాన్ని నేర్పిందని చెప్పారు. తనను గెలిపించినవారు వినయంగా ఉండటం నేర్పారని, ఓటమి లేదా ఎదురుదెబ్బలు తిరిగి నిలబడే శక్తిని ఇచ్చాయని మోదీ పేర్కొన్నారు. శ్రేయోభిలాషులు ప్రోత్సహించగా, విమర్శకులు తనను తాను లోతుగా పరిశీలించుకునే అవకాశం కల్పించారని చెప్పారు. తనకు మద్దతు ఇచ్చినవారు విశ్వాసం శక్తిని తెలియజేస్తే, తనను వ్యతిరేకించినవారు ప్రజాస్వామ్య బలాన్ని అర్థం చేసుకునేలా చేశారని వివరించారు. 25 ఏళ్ల ప్రస్థానం కేవలం గతాన్ని గుర్తుచేసుకునే సందర్భం కాదని ప్రధాని స్పష్టం చేశారు. భవిష్యత్తు కోసం కొత్త సంకల్పాన్ని పునరుద్ఘాటించాల్సిన సమయమని అన్నారు.

### 'సేవే లక్ష్యంగా స్వయంసేవకులు'

తాను ఎప్పుడూ ఒంటరిగా భావించలేదని మోదీ అన్నారు. దేశ సాంస్కృతిక ఆత్మను కాపాడుతూ, భారత్‌కు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న అనేక మంది స్వయంసేవకులు, కార్యకర్తలు తనకు అండగా ఉన్నారని చెప్పారు. తమను తాము 'దేశ సేవకులు, మానవాళికి సేవ చేసే సేవకులు'గా భావిస్తూ పనిచేస్తున్న ప్రతి స్వయంసేవకుడు, కార్యకర్తకు గౌరవంగా నమస్కరిస్తున్నట్లు తెలిపారు. దేశ సేవలో వారి నిబద్ధతను కొనియాడారు. వేదాల నుంచి స్వామి వివేకానంద వరకు గొప్ప ఆలోచనలను నిరంతరం ఆచరిస్తూ వచ్చిన భారతదేశం తనకు సేవ చేసే శక్తిని అందిస్తోందని ప్రధాని అన్నారు. వేల ఏళ్ల సాంస్కృతిక వారసత్వం ఉన్న దేశానికి సేవ చేసే అవకాశం లభించడం తనకు గర్వకారణమని పేర్కొన్నారు. మానవత్వంపై ప్రపంచానికి విశ్వాసం కల్పించిన భారతదేశానికి సేవ చేస్తున్న సమయంలో తాను ఎప్పుడూ ఒంటరిగా భావించలేదన్నారు.

### వికసిత్ భారత్ కోసం లక్ష్యాలు

ఒకప్పుడు మనకు ఉగ్రవాదం పెనుముప్పుగా ఉండేదని, ఇప్పుడు భారత్ అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు పెడుతోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ వేగాన్ని ఇక ఎవరూ ఆపలేరన్నారు. భారత తయారీ విమానాల గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు త్వరలో వస్తుందన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్‌ను సాధించాలనే లక్ష్యంపై ఎలాంటి సందేహం లేదని మోదీ స్పష్టం చేశారు. ఈ లక్ష్యాన్ని కచ్చితంగా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అత్యున్నత మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను నిలబెట్టడం. ప్రపంచంలోనే అత్యున్నత మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను నిలబెట్టడం, విభిన్న రంగాలలో దేశాన్ని స్వయంసమృద్ధిగా తీర్చిదిద్దడం, ప్రపంచ ఉత్పాదక రంగానికి భారతదేశాన్ని ప్రధాన కేంద్రంగా మార్చడం. ప్రతిష్ఠాత్మక ఒలింపిక్ క్రీడలను భారతదేశంలో విజయవంతంగా నిర్వహించడం వంటివి కూడా సాధిస్తామని తెలిపారు. అంతరిక్ష పరిశోధనల్లో సరికొత్త శిఖరాలను అధిరోహించడం కూడా చేస్తామని వివరించారు.

### వినాయకుడికి ప్రత్యేక పూజలు

అంతకు ముందు 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా దిల్లీలోని సరోజినీ నగర్‌లో ఉన్న శ్రీ వినాయక మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న తన కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ విఘ్నహర్త ఆశీస్సులతో అందరికీ మేలు జరగాలని, దేశం నిరంతర ప్రగతిపథంలో సాగాలని మోదీ ఆకాంక్షించారు.

# ఎన్నికల కమిషనర్ల నియామకాల తీర్పు రికాల్‌పై పిటిషన్

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామకానికి సంబంధించిన 2023 చట్టంపై దాఖలైన పిటిషన్ల విషయంలో సుప్రీంకోర్టులో కీలక పరిణామం జరిగింది. ఈ అంశంపై సెప్టెంబర్ 23న వెలువడిన భిన్నమైన తీర్పును వెనక్కి తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను పరిశీలించేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. ప్రధాని, లోక్‌సభ విపక్ష నేత, సీజేఐలతో కూడిన కమిటీ చేసే సిఫార్సుపై సీఈసీ, ఈసీల నియామకాలను రాష్ట్రపతి చేస్తారని 2023 మార్చి 2న ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. సీజేఐ బదులు కేంద్ర మంత్రికి అవకాశమిస్తూ ఆ ఏడాది డిసెంబరులో పార్లమెంటులో చట్టాన్ని రూపొందించడంతో దాని రాజ్యాంగబద్ధ చెల్లుబాటును పలువురు సవాల్ చేశారు. ఈ పిటిషన్లను విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి అప్పగించాలా? అనే అంశంపై సెప్టెంబర్ 23న జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే ఈ అంశంపై ఇద్దరు న్యాయమూర్తులు ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. ఫలితంగా భిన్నమైన తీర్పులు వెలువడ్డాయి.



### భిన్న తీర్పులు

ఈ కేసును మరింత విస్తృతమైన రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేయాలని కేంద్రం కోరింది. అయితే జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ అభ్యర్థనను తిరస్కరించారు. ఎంపిక కమిటీలో ఒక క్యాబినెట్ మంత్రిని చేర్చడం వల్ల దాని తటస్థ స్వరూపం పోతుంది. 2023 చట్టం కార్యనిర్వాహక వర్గానికి ఎక్కువ అధికారాన్ని కట్టబెడుతుందని అభిప్రాయపడ్డారు. విపక్ష నేత ఉనికి నామమాత్రం అవుతుందని, కమిటీలో ఆయనను చేర్చిన ఉద్దేశం అలంకారప్రాయంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. కానీ, జస్టిస్ దత్తా వ్యాఖ్యను వ్యతిరేకిస్తూ, కేంద్ర వాదనను జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ మాత్రం ఏకీభవించారు. ఆర్టికల్ 145(3) ప్రకారం ఈ అంశాన్ని రాజ్యాంగ ధర్మాసనం అధికారికంగా నిర్ణయించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిపై విస్తృత ధర్మాసనం పరిశీలించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీంతో తదుపరి చర్యల కోసం ఈ అంశాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వద్దకు పరిపాలనా పరంగా పంపాలని ద్విసభ్య ధర్మాసనం నిర్ణయించింది. తగిన సంఖ్యలో న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనాన్ని ఏర్పాటు చేసి, అంశంపై సమర్థవంతమైన, తుది నిర్ణయం తీసుకునేలా చేయాలని సూచించింది.

### తీర్పు వెనక్కి తీసుకోవాలంటూ పిటిషన్

ఈ పరిణామాల నేపథ్యంలో భిన్నమైన తీర్పును రీకాల్ చేయాలని కోరుతూ ప్రత్యేక పిటిషన్ దాఖలైంది. సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ బుధవారం ఈ విషయాన్ని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనతో కూడిన ధర్మాసనం ముందు ఈ అంశాన్ని ప్రస్తావించారు. పిటిషన్‌ను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని సీజేఐ తెలిపారు. తమ పిటిషన్?కు సంబంధించిన వివరాలను ధర్మాసనానికి న్యాయవాది గోపాల్ వివరించారు. తొలుత ఈ రీకాల్ పిటిషన్?ను జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం ముందు ప్రస్తావించినట్లు చెప్పారు. అయితే అనంతరం ఆ ధర్మాసనం నుంచి కేసును తప్పించారని, ప్రధాన న్యాయమూర్తి ముందు ఈ విషయాన్ని ప్రస్తావించాలని సూచించినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే క్యూరేటివ్ పిటిషన్ కూడా దాఖలైందని ఆయన కోర్టుకు వెల్లడించారు. అయితే క్యూరేటివ్ పిటిషన్‌కు, ప్రస్తుతం దాఖలు చేసిన రీకాల్ పిటిషన్‌కు తేడా ఉందని స్పష్టం చేశారు. క్యూరేటివ్ పిటిషన్ తనదైన న్యాయపరమైన ప్రక్రియలో ముందుకు వెళ్లాల్సి ఉంటుందని, ప్రస్తుత దరఖాస్తు మాత్రం సెప్టెంబర్ 23న వెలువడిన తీర్పును వెనక్కి తీసుకోవాలని కోరుతోందని వివరించారు.

# ఎల్‌కే అడ్వాణీని కలిసిన ప్రధాని మోదీ

బీజేపీ సీనియర్ నాయకుడు ఎల్‌కే అడ్వాణీని ఆయన నివాసంలో ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం కలిశారు. ప్రభుత్వాధినేతగా 25ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో అడ్వాణీకి మోదీ కలిసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా అడ్వాణీ ఆరోగ్య విషయాలను పీఎం మోదీ అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్?లో ఓ పోస్టు షేర్ చేశారు. 'అడ్వాణీజీని ఆయన నివాసంలో కలిసి, వారి ఆశీస్సులు తీసుకున్నాను. దశాబ్దాల తరబడి ఆయన అందించిన ప్రజా సేవ, జాతీయ జీవనంలో ఆయన చేసిన కృషి చెరగని ముద్ర వేశాయి. భారతదేశ పురోగతిని బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు' అని పేర్కొంటూ అడ్వాణీతో దిగిన తాజా ఫొటోను మోదీ షేర్ చేసుకున్నారు. కాగా, పీఎం మోదీ ప్రభుత్వాధినేతగా నేటితో 25ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా బీజేబీ శ్రేణులు సేవా సంకల్ప్ అభియాన్ పేరిట కార్యక్రమాలు నిర్వహించాయి. అంతకుముందు బుధవారం ఉదయాన్ని దిల్లీలోని శ్రీ వినాయక మందిరంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక పూజలు చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న తన కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ విఘ్నహర్త ఆశీస్సులతో అందరికీ మేలు జరగాలని, దేశం నిరంతర ప్రగతిపథంలో సాగాలని మోదీ ఆకాంక్షించారు.అనంతరం దిల్లీలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప్ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా తన 25ఏళ్ల పాలనా ప్రస్థానాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. 2001 అక్టోబర్ 7న గుజరాత్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఈ స్థాయికి వస్తానని తానెప్పుడూ ఊహించలేదని అన్నారు. పని చేయడమే తన ధర్మమని, దేశం కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. దేశాభివృద్ధికి ఓటు బ్యాంకు రాజకీయాలు, కులాల వారీగా సమాజాన్ని విభజించడం అతిపెద్ద అవరోధాలని మోదీ హెచ్చరించారు.

### ప్రపంచం చూపు భారత్ వైపు

ప్రస్తుతం ప్రపంచమంతా భారత్ వైపే చూస్తోందని అన్ని రంగాల్లో ఆవిష్కరణలతో కొత్త చరిత్ర లిఖించడానికి ఇదే సరైన సమయమని మోదీ పేర్కొన్నారు. ఒకప్పుడు ఉగ్రవాదం పెనుముప్పుగా ఉండేదని ఇప్పుడు భారత్ అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు పెడుతోందన్నారు. ఈ వేగాన్ని ఎవరూ ఆపలేరన్నారు. భారత తయారీ విమానాల గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు త్వరలో వస్తుందన్నారు. ప్రత్యర్థుల విమర్శలే తనను లోతుగా ఆలోచించేలా చేసి బలోపేతం చేశాయని అన్నారు.

## దిల్లీలో కుప్పకూలిన 5 అంతస్తుల భవనం

దేశ రాజధాని దిల్లీలోని సీమాపురిలో ఐదంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో గర్భిణి, ఒక చిన్నారి ఉండడం స్థానికంగా అందర్నీ కలచివేస్తుంది. మరో ఎనిమిది మంది ఈ ప్రమాదంలో గాయపడ్డారు. పలువురు భవన శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో భవనం పక్కనే ఉన్న ఇళ్లు కూడా దెబ్బతిన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటనాస్థలంలో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో కొంతమందిని సురక్షితంగా బయటకు తీశారు. దిల్లీలో నిన్న సంభవించిన భూ ప్రకంపనలు కారణంగానే భవనం కూలి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా, ఇటీవలే దిల్లీలోని సత్యానికేతన్ ప్రాంతంలో బాలుర పీజీ భవనం కుప్పకూలి ఏడుగురు మృతి చెందిన ఘటన మరువకముందే మరో భవనం కుప్పకూలడం భద్రతా వైఫల్యాలను మరోసారి బట్టబయలు చేసింది.

## యూపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఆరాధన మిశ్రా



ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ కీలక మార్పులు చేపట్టింది. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా అజయ్ రాయ్ స్థానంలో బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన ఆరాధన మిశ్రా మోనాను అధిష్ఠానం నియమించింది. రాష్ట్రంలో చేజారిన బ్రాహ్మణ ఓటు బ్యాంకును తిరిగి దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. అయితే, దశాబ్దం క్రితం విఫలమైన పాత వ్యూహాన్నే కాంగ్రెస్ పునరావృతం చేస్తోందన్న విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. గతంలో 2017 యూపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ కాంగ్రెస్ ఇటువంటి వ్యూహాన్నే అనుసరించింది. అప్పటి ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సూచన మేరకు, బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన షీలా దీక్షిత్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా రంగంలోకి దింపింది. రాష్ట్ర జనాభాలో దాదాపు 10 నుంచి 12 శాతం ఉన్న బ్రాహ్మణ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటే పార్టీకి పూర్వవైభవం లభిస్తుందని అప్పట్లో అంచనా వేసింది. అయితే, ఆ ప్రయోగం ఆశించిన ఫలితాలను ఇవ్వకపోగా, తీవ్రంగా బెడిసికొట్టడంతో కాంగ్రెస్ కేవలం ఏడు స్థానాలకే పరిమితం కావాల్సి వచ్చింది. ప్రస్తుతం మరోసారి అదే బాటలో పయనిస్తున్న కాంగ్రెస్‌కు, ఈసారి మిత్రపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) నుంచే సవాళ్లు ఎదురయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ తన 'పీడీఏ' (పిచ్‌డా, దళిత్, అల్పసంఖ్యాక్) నినాదాన్ని మరింత విస్తృతం చేశారు. పీడీఏలోని 'పి' అంటే 'పండిట్' (బ్రాహ్మణులు) అని కూడా అర్థం చెబుతూ ఆ సామాజికవర్గ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ ప్రభుత్వం బ్రాహ్మణులను విస్మరిస్తోందని ఆయన నిరంతరం విమర్శలు గుప్పిస్తున్నారు.

## 'ఎంపీలను కొడతారా ఇక్కడి నుంచి కదిలేదే లేదు'



భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా దిల్లీలో ఇండియా కూటమి ఎంపీలు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ జంతర్ మంతర్‌కు ర్యాలీగా వెళ్తున్న ప్రతిపక్ష పార్టీల ఎంపీలను దిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో పోలీసులు తమను ముందుకు వెళ్లకుండా అడ్డుకోవడంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా రోడ్డు మీదే నేలపై పడుకొని నిరసన వ్యక్తం చేశారు. తనను అక్కడి నుంచి లేపేందుకు ప్రయత్నించగా, మహిళా పోలీసులు తనపై దాడి చేశారని, తన శరీరమంతా గోళ్లతో గాయపరిచారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసీని కలవాలని వెళ్తుంటే ఎంపీలను కొడతారా? అని ప్రశ్నించారు. 'నేను ఇక్కడి నుంచి కదిలేది లేదు. కేవలం ఎన్నికల సంఘాన్ని కలవాలనుకున్న ఎంపీలతో వారు ప్రవర్తించే తీరు ఇదేనా? ఈ విధంగా ఎంపీలను కొడతారా? మహిళా పోలీసులు నన్ను గోళ్లతో గాయపరిచి కిందికి తోసేశారు. వారి బలగాలను వెనక్కి పిలవమనండి' అని ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు జంతర్ మంతర్ సమీపంలోని ఆందోళన స్థలం నుంచి ప్రియాంక గాంధీని బలవంతంగా తరలించారు.

### రాహుల్ సహా పలువురు ఎంపీలు అదుపులోకి

మరోవైపు లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ సహా పలువురు ఎంపీలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు రెండు గంటల పాటు అదుపులో ఉంచుకుని ఆ తర్వాత విడుదల చేశారు. జంతర్ మంతర్‌కు చేరుకునే క్రమంలో భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. ఎంపీలు ప్రయాణిస్తున్న బస్సులను కూడా నిరసన ప్రదేశానికి కొంత దూరంలోనే నిలిపివేశారు. ఈ క్రమంలోనే కొందరు కాంగ్రెస్ ఎంపీలు బస్సులపైకి ఎక్కి నినాదాలు చేశారు.

ఎన్ని కేసులు పెట్టినా పోరాటం ఆగదు: మల్లికార్జున ఖర్గేమంగళవారం ఆకాశవాణి భవన్ ప్రాంగణంలోకి అనుమతి లేకుండానే ప్రవేశించారనే ఆరోపణలపై రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ఎంపీలపై దిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీనిపై స్పందించిన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ్య ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కేంద్రంపై తీవ్ర విమర్శలు చేశారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. 'మాపై ఎన్ని కేసులు పెట్టినా, ఎంతలా బెదిరించాలని చూసినా మేం భయపడేది లేదు. నవ్వుతూనే ముందుకెళ్తాం. ప్రజల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది' అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ కూడా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లాలనుకుంటున్నా పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని, వారు గూండాయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా పోతోందని మండిపడ్డారు. ఇదే అంశంపై స్పందించిన మరో కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా– శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం తమ ప్రజాస్వామ్య హక్కు అని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ని ప్రస్తావిస్తూ జంతర్ మంతర్ నిరసన ప్రదేశమైనప్పుడు అక్కడికి కూడా ఎంపీలను అనుమతించకపోతే ఎక్కడ ఆందోళన చేయాలని ప్రశ్నించారు. ఇక సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సహా కేంద్ర ప్రభుత్వంపైనా తమ పోరాటం కొనసాగుతుందని ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా వ్యాఖ్యానించారు. వరుసగా రెండో రోజు ప్రతిపక్షాల ఆందోళనసర్ ప్రక్రియపై ప్రతిపక్షాల ఆందోళన వరుసగా రెండో రోజు కొనసాగింది. మంగళవారం రోజు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లిన ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. తర్వాత రాహుల్, ప్రియాంక గాంధీ సహా కొందరు ఆకాశవాణి భవన్ ప్రాంగణంలో నిరసన కొనసాగించారు. దాదాపు 9 గంటల పాటు ఆందోళన తర్వాత పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇక బుధవారం మధ్యాహ్నం ఖర్గే నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు సమావేశపై తదుపరి కార్యాచరణపై చర్చించారు. అనంతరం జంతర్ మంతర్‌వైపు ర్యాలీగా బయల్దేరారు. ఈ నేపథ్యంలోనే దిల్లీలోని జంతర్ మంతర్ పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక్కడ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనేది వారి ప్రధాన డిమాండ్‌గా ఉంది.

# వైల్డ్ కార్డ్ ఎంట్రీలపైనే జగన్ ఆశలు



**విశాఖపట్టణం :** వైసీపీలో వారసత్వ రాజకీయాలు జోరుగా సాగుతూ ఉంటాయి. జగన్ కూడా వైయస్ వారసుడే కాబట్టి.. పైగా ఆయన పేరు చెప్పుకునే పార్టీకి పేరు పెట్టుకున్నారు. వైయస్ పేరు లేకుంటే జగన్ కు ఈరోజుకు కూడా గుర్తింపు లేదు. ఎందుకంటే రాజశేఖర్ రెడ్డి వేసిన రాజకీయ పునాదులు అటువంటివి. జగన్ పార్టీలో కూడా వారసత్వ రాజకీయాలు జోరుగా సాగుతూ ఉంటాయి. అందువల్లే ఆ పార్టీలో ఉన్న నాయకులు తమ వారసులను లేదా బంధువులను.. ఇతర అనుచరులను రాజకీయాల్లోకి తీసుకొస్తూ ఉంటారు.ప్రస్తుతం ఏపీలో పురపాలక ఎన్నికలు జరగబోతున్నాయి. వైసిపి ఇప్పుడు అధికారం లేదు. అలాగని పూర్తిగా హ్యాండ్సప్ అవ్వకుండా.. గట్టిగా పోరాటం చేయాలని నేతలు నిర్ణయించుకున్నారు. అందువల్లే కీలకమైన నగర పాలకాలలో పోటీకి సై అంటున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. నాడు విశాఖపట్నం.. గుంటూరు.. నెల్లూరు నగర పాలకాలను వైసిపి దక్కించుకుంది. అయితే ఈసారి కూడా ఆ మూడు స్థానాల మీద గట్టిగా దృష్టి సారించినట్టు సమాచారం.. అందువల్లే ఈ మూడు కార్పొరేషన్లలో కొత్త పేర్లు తెరమీదకి వచ్చినట్టు ప్రచారం జరుగుతుంది.విశాఖపట్నంలో బొత్స సత్యనారాయణ కుమార్తె అనూష.. గుంటూరు నుంచి మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె మౌనిక.. నెల్లూరు నుంచి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత పేర్లు వినిపిస్తున్నాయి. విశాఖపట్నం వైసిపికి కీలకమైన రాజకీయ కేంద్రం. ఇక్కడ బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. పొలిటికల్గా యాక్టివ్ గా ఉన్న అనూషకు ఇటీవల భీమిలి సెగ్మెంట్ బాధితులు అప్పగించింది పార్టీ. వాస్తవానికి ఆమెను జిల్లా పరిషత్ కు పోటీ చేయించే ఆలోచనలో బొత్స ఉన్నారని చర్చ కూడా నడిచింది. ఆ తర్వాత రాజకీయ పరిణామాలు వేరే విధంగా మారిపోయాయి. దీంతో భీమిలి అనూష చేతికి సొంతమయ్యాయి. భీమిలిలో పార్టీని బలోపేతం చేస్తూనే.. విశాఖ మేయర్ పీఠం రేసులో అనూషను నిలబడితే ఎలా ఉంటుందనే ఆలోచన వైసీపీకి వచ్చినట్టు తెలుస్తోంది.ఇక గుంటూరు కార్పొరేషన్ విషయంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె మౌనిక పేరు పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. ఈమె తండ్రికి సపోర్ట్ గా నిలుస్తున్నారు. ఆమధ్య రాంబాబు కు సంబంధించిన కొన్ని వ్యవహారాలు చర్చకు దారి తీసినప్పుడు మౌనిక పొలిటికల్ స్క్రీన్ మీదకి వచ్చారు. నాడు ఆమె తండ్రికి సపోర్ట్ గా నిలిచారు. ఇక అధికార పక్షానికి గట్టిగానే కౌంటర్లు ఇచ్చారు. నాడు రాంబాబుకు సరైన వారసురాలు దొరికిందని రాజకీయవర్గాలలో చర్చ మొదలైంది. రాంబాబు ఆ మధ్య జైలుకు వెళ్లిన తర్వాత బెయిల్ మీద బయటకు వచ్చారు. ఆ తర్వాత మౌనిక అంతగా కనిపించలేదు. అయినా సరే ఆమెనే గుంటూరుకు దించితే బాగుంటుంది అని చర్చ నడుస్తోంది.నెల్లూరు కార్పొరేషన్ విషయానికొస్తే మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత పేరు వినిపిస్తోంది. గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ అయిన సమయంలో పూజిత తండ్రికి సపోర్ట్ గా నిలిచారు. రాజకీయంగా స్పందించారు. ప్రస్తుతం ఆమె వైసీపీ మహిళా విభాగం సంబంధించి వర్కింగ్ ప్రెసిడెంట్గా కొనసాగుతున్నారు. అనూష, మౌనికతో పోల్చి చూస్తే పూజిత పార్టీ వ్యవహారాలలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాత్రలు పోషిస్తున్నారు. రాజకీయంగా యాక్టివ్గా కొనసాగుతున్నారు.. సో ఈ దగ్గర 3 ముఖ్యమైన కార్పొరేషన్లలో ముగ్గురు వారసురాళ్లను రంగంలోకి దింపితే.. క్యాడర్లో కూడా ఉత్సాహం పెరుగుతుందని వైసీపీ పెద్దలు భావిస్తున్నారు.. తండ్రులకు సీనియారిటీ ఉండడం.. కుమార్తెలు కూడా దూకుడుగా ఉండడంతో రాజకీయంగా కలిసి వస్తుందని వైసీపీ అధిష్టానం భావిస్తుంది. అయితే ఇంతవరకు రిజర్వేషన్లు తేలలేదు కాబట్టి.. రాజకీయ సమీకరణాలు.. కేడర్ అభిప్రాయాలు.. ఇతర విషయాలను పరిశీలనలోకి తీసుకున్న తర్వాత వీరి ముగ్గురి పోటీ గురించి అసలు విషయాలు బయటకు తెలుస్తాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# అసెంబ్లీ ఫార్ములా రగడ...




**ఒంగోలు :** ఆంధ్రప్రదేశ్లో అధికార కూటమి ఇప్పుడు మరో కీలక రాజకీయ పరీక్షను ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి సాధించిన విజయాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పునరావృతం చేయాలన్న లక్ష్యంతో కూటమి నాయకత్వం వ్యూహరచనకు పదును పెడుతోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మధ్య జరిగిన సుదీర్ఘ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.అమరావతిలో దాదాపు రెండు గంటల పాటు జరిగిన భేటీలో స్థానిక ఎన్నికల్లో కూటమి ఎదుర్కొనే ప్రధాన సవాళ్లపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశం కేవలం సీట్ల పంపకాలపై చర్చకే పరిమితం కాలేదన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు టీడీపీ?జనసేన మధ్య సమన్వయం ఎలా ఉండాలి? ఏ పార్టీకి ఏ ప్రాంతంలో బలం ఉంది? మిత్రపక్షాల మధ్య పోటీ కారణంగా ఓట్లు చీలకుండా ఎలా చూడాలి? అనే అంశాలే అసలు ఎజెండాగా కనిపిస్తున్నాయి.సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రధాన కారణాల్లో టీడీపీ, జనసేన మధ్య సమన్వయం ఒకటి. ఇప్పుడు అదే ఫార్ములాను స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అమలు చేయాలని నాయకత్వం భావిస్తోంది. అయితే స్థానిక ఎన్నికల స్వభావం అసెంబ్లీ ఎన్నికల కంటే భిన్నం. ఇక్కడ అభ్యర్థుల వ్యక్తిగత ప్రభావం, స్థానిక వర్గ సమీకరణాలు, కుటుంబ రాజకీయాలు, గ్రామస్థాయి సంబంధాలు, స్థానిక నాయకుల మధ్య పోటీ వంటి అంశాలు కీలకంగా మారతాయి. అందుకే రాష్ట్రస్థాయిలో కుదిరే అవగాహనను క్షేత్రస్థాయిలో అమలు చేయడం కూటమి నాయకత్వానికి అసలు సవాలుగా మారనుంది.ఈ నేపథ్యంలో టీడీపీ, జనసేన మధ్య ప్రత్యేక సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయం కీలకంగా మారింది. ఏ ప్రాంతంలో ఏ పార్టీకి బలమైన కేడర్, సామాజిక ఆధారం, స్థానిక నాయకత్వం ఉందో అంచనా వేసి, అక్కడ ఆ పార్టీకి ప్రాధాన్యం ఇచ్చే విధానం తెరపైకి వస్తోంది.ఇది కేవలం సీట్ల సర్దుబాటు కాకుండా.. కూటమి ఓటు బ్యాంకును సమర్థంగా వినియోగించుకునే ప్రయత్నంగా చూడొచ్చు. ఒకే ప్రాంతంలో మిత్రపక్షాలు పరస్పరం పోటీ పడితే అధికార వ్యతిరేక ఓటుతో పాటు కూటమి ఓటు కూడా చీలిపోయే అవకాశం ఉంటుంది. ఈ ప్రమాదాన్ని ముందుగానే అడ్డుకోవడమే సమన్వయ కమిటీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది.పవన్ కళ్యాణ్తో సమావేశం అనంతరం చంద్రబాబు టీడీపీ ముఖ్య నేతలతో ప్రత్యేకంగా భేటీ కావడం కూడా రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. స్థానిక ఎన్నికల విషయంలో పార్టీ అంతర్గతంగా ఎలాంటి అసంతృప్తి తలెత్తకుండా చూడాలని చంద్రబాబు స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. స్థానిక ఎన్నికల్లో టికెట్ దక్కని నాయకులు, ఆశావహులు అసంతృప్తికి గురైతే దాని ప్రభావం నేరుగా క్షేత్రస్థాయిలో పడే అవకాశం ఉంది. అందుకే వ్యక్తిగత ప్రయోజనాల కంటే కూటమి ప్రయోజనాలే ముఖ్యమని టీడీపీ నాయకత్వం స్పష్టం చేస్తోంది.స్థానిక సంస్థల ఎన్నికలు కూటమికి కేవలం మరో ఎన్నిక కాదు. అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ?జనసేన భాగస్వామ్యం క్షేత్రస్థాయిలో ఎంతవరకు బలపడిందో తేల్చే పరీక్ష కూడా. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కనిపించిన ఐక్యతను గ్రామస్థాయి రాజకీయాల్లో కొనసాగించగలిగితే కూటమి మరింత బలపడే అవకాశం ఉంటుంది.అయితే స్థానిక ఎన్నికల్లో వ్యక్తిగత ఆశలు, స్థానిక ఆధిపత్య పోటీలు, టికెట్ల కోసం పోటీ పెరగడం సహజం. ఈ విభేదాలను ఎంత సమర్థంగా పరిష్కరిస్తారన్నదే కూటమి విజయానికి కీలకంగా మారనుంది.మొత్తంగా చంద్రబాబు?పవన్ భేటీని చూస్తే.. స్థానిక ఎన్నికల్లో ఎవరు ఎన్ని స్థానాలు గెలుస్తారనే దానికంటే ముందుగా కూటమి భాగస్వామ్య పక్షాలు ఒకరినొకరు ఎంతవరకు సమన్వయం చేసుకుంటాయన్నదే అసలు రాజకీయ కథగా మారుతోంది. గ్రామస్థాయిలో ఈ సమన్వయం సక్సెస్ అయితే స్థానిక ఎన్నికల ఫలితాలు కూటమికి మరో పెద్ద రాజకీయ బలంగా మారే అవకాశం ఉంది.

# గాడిన పడుతున్న ఆర్థిక వ్యవస్థ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుడ్ న్యూస్. ఆర్థిక కష్టాలతో ఇబ్బంది పడుతున్న ఆ రాష్ట్రం ఇప్పుడు గాడిలో పడుతుంది. చంద్రబాబు దార్శనీయకమైన పరిపాలన ఆ రాష్ట్రానికి ఆయువు పట్టు లాగా మారింది. ఆయన నాయకత్వంలో ఏపీ రాష్ట్రం అనేక రంగాలలో అభివృద్ధి సాధిస్తోంది. ఇప్పుడు ఏకంగా జాతీయ సగటును మించిపోయింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానాకు జీఎస్టీ వసూళ్లు ఊరట కలిగించే విధంగా ఉన్నాయి. రాష్ట్రంలో పన్ను ఆదాయం పెరుగుతున్న నేపథ్యంలో ఆర్థిక కార్యకలాపాలలో కదలిక కొనసాగుతోంది. ముఖ్యంగా 2026 సెప్టెంబర్ లో ఏపీ నెట్ జీఎస్టి వసూళ్లు జాతీయ వృద్ధి సగటును మించిపోయాయి. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేస్తోంది. 2026 సెప్టెంబర్ నెలలో ఆంధ్రప్రదేశ్ నెట్ జీఎస్టి వసూళు 3,182.87 కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాది వసూళ్లు సెప్టెంబర్ నెలలో 2,789.50 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాదితో పోల్చి చూస్తే వసూళ్ల వృద్ధి 14.1 సున్న శాతంగా నమోదయింది. ఇక ఇదే సమయంలో జాతీయస్థాయిలో పోస్ట్ సెటిల్మెంట్ నెట్ జీఎస్టి వృద్ధి రేటు సాగటు 8 శాతం గా ఉంది. అంటే జాతీయ సగటుతో పోల్చి చూస్తే ఏ అభివృద్ధి గణనీయంగా నమోదయింది.ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు పరిశీలిస్తే రాష్ట్ర నెట్ జీఎస్టి వసూళ్లు 19,635.49 కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాది ఇదే కాలంలో 16,760.21 కోట్లుగా వసూళ్ళు ఉన్నాయి. గత ఏడాదితో పోల్చి చూస్తే ఏకంగా 18% వృద్ధి నమోదయింది. మొత్తం కమర్షియల్ ట్యాక్స్ వసూళ్లు కూడా సెప్టెంబర్ నాటికి 30,435.98 కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాది ఇదే సమయానికి 25,892.92 కోట్లుగా ఉన్నది. గత ఏడాదితో పోల్చి చూస్తే వృద్ధిరేటు ఏకంగా 18% అధికంగా నమోదయింది.ఈ పెరుగుదలకు పన్ను చెల్లింపుల్లో మెరుగైన అనుసరణ.. కట్టుదిట్టమైన తనిఖీ.. రెవెన్యూ మానిటరింగ్.. ఆర్థిక కార్యకలాపాల విస్తరణ వంటివి కారణాలని అధికారులు చెబుతున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డేటా అనలటిక్స్.. యూపీఐ లావాదేవీల విశ్లేషణ.. ఐ జీఎస్టి రివర్సల్స్ డిస్కం ఆదారిత రిజిస్ట్రేషన్ వెరిఫికేషన్ వంటి చర్యలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయడంతో ఆదాయం పెరిగిపోయింది.ప్రభుత్వ చర్యలు మాత్రమే కాకుండా.. వినియోగం.. వ్యాపార కార్యకలాపాలు.. పన్ను అనుసరణ వంటి అనేక అంశాలు కూడా జీఎస్టీ వసూళ్లకు దోహదం చేశాయని వాణిజ్య శాఖ అధికారులు చెబుతున్నారు. జాతీయస్థాయిలో సెప్టెంబర్ 2026 లో మొత్తం స్థూల జీఎస్టి వసూళ్లు కూడా 14.7% పెరిగాయి. మొత్తంగా 2.3 లక్షల కోట్లకు చేరుకున్నాయి. మొత్తంగా చూస్తే జీఎస్టి వసూళ్లలో ఏపీ నమోదు చేస్తున్న అభివృద్ధి రాష్ట్ర ప్రజలకు కొంత ఆర్థిక వెసులుబాటు కల్పించే పరిణామం లాగా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఇదే ధోరణి కొనసాగితే ఏపీ రాష్ట్రం ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధిస్తుంది. సమర్థవంతమైన నాయకత్వం.. ఆర్థిక అంశాలలో పొదుపు వల్ల ఈ స్థాయిలో వసూళ్లు సాధ్యమయ్యాయి. కాగా, ఏపీ ఖజానా ఇలా కావడం.. జగన్ కు మింగుడుపడని వార్త అని టీడీపీ నాయకులు అంటున్నారు.

## కార్యకర్తలే పార్టీకి వెన్నెముక.. వారి సంక్షేమమే లక్ష్యం!

ఎటపాకలో వైఎస్సార్సీపీ కార్యకర్తలకు ఐడీ, ప్రమాద బీమా కార్డుల పంపిణీ

పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటాం: మండల నాయకులు



**ఎటపాక, అక్టోబర్ 7, మీ వార్త ప్రతినిధి:** పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడుతున్న కార్యకర్తల సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తోందని మండల నాయకులు పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సూచనలతో ఎటపాక మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు కార్డులు, ఉచిత ప్రమాద బీమా కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే వెన్నెముకగా నిలుస్తున్నారని అన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలు, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో గుర్తింపు కార్డులతో పాటు ప్రమాద బీమా సౌకర్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మండల కమిటీ నాయకులు, ముఖ్య నేతలు తమ చేతుల మీదుగా కార్యకర్తలకు ఐడీ, ఇన్సూరెన్స్ కార్డులను అందజేశారు. కార్డులు అందుకున్న కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తూ పార్టీ బలోపేతానికి మరింత ఉత్సాహంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల అధ్యక్షుడు ఆకుల వెంకటరామారావు (పెద్దోడు), రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి), మండల సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, యువజన విభాగం అధ్యక్షుడు తోట శశికుమార్ చల్లమని, పెనుబల్లి కోటేష్, పులుసు వంశీ, కాటం స్వరూప, సుజాత, వినోద్, నరేష్, భద్రయ్య, పాపారావు, సోడే ప్రసాద్, ఎడ్ల ప్రసాద్, పండు బాబు, నూతి రమేష్, బోయిన శీను, బాబురావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై యుద్ధం..

-మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను డ్రగ్స్ మహమ్మారి బారి నుంచి కాపాడేందుకు బహుముఖ వ్యూహంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇప్పటికే 'ఈగల్ క్లబ్'లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో 'ఆపరేషన్ చైతన్యం', విద్యాసంస్థల సమీపంలో 'సేఫ్ క్యాంపస్ జోన్', యువత కోసం 'డ్రగ్స్ వద్దు బ్రో' వంటి కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీలు, కాలేజీల్లో విద్యార్థులతో నెలకోసారి టౌన్ హాల్ సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ నివారణపై ఇతర రాష్ట్రాలతో సమన్వయం కోసం త్వరలో విశాఖపట్నంలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్ నిర్వహించాలని, సింథటిక్ డ్రగ్స్ నియంత్రణలో పంజాబ్ పోలీసుల అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ, ఒడిశా నుంచి గంజాయి రవాణాను అడ్డుకునేందుకు సరిహద్దు చెక్‌పోస్టుల్లో నిఘాను పటిష్ఠం చేశామని, డ్రోన్ల వినియోగాన్ని కూడా పెంచుతామని తెలిపారు. సమాజంలో చైతన్యం తెచ్చేందుకు 'బ్రేక్ ద సైలెన్స్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు.

ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో పట్టుబడిన గంజాయి చాక్లెట్లు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చినట్లు గుర్తించామని, ఆయా రాష్ట్రాల అధికారులను అప్రమత్తం చేశామన్నారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయిస్తున్న 20 మెడికల్ షాపులను సీజ్ చేశామని, విజయవాడ, రాజమండ్రి నగరాల్లోని బ్లేడ్ బ్యాచ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. డ్రగ్స్ రవాణాను గుర్తించేందుకు 36 శిక్షణ పొందిన జాగిలాలను వినియోగిస్తున్నామని, రాపిడ్ డ్రగ్ డిటెక్షన్ కిట్లతో అనుమానితులకు పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 192 మంది పాత నేరస్థులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, గుమ్మిడి సంధ్యారాణి, ఇంటిలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్డా, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియాకు స్పష్టంగా వివరించాలి

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వాలని ఆదేశించారు. కర్మయోగి కార్యక్రమంలో భాగంగా మంత్రులు తమ శాఖల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని చంద్రబాబు సూచించారు. మోదీని 'రైట్ టైమ్– రైట్ ప్లేస్– రైట్ లీడర్'గా చంద్రబాబు అభివర్ణించారు. నరేంద్ర మోదీ కార్యక్రమాలపై నిరంతరం ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారని మంత్రి లోకేశ్ తెలిపారు. ప్రధానిగా ఉన్నప్పటికీ అందరి అభిప్రాయాలను మోదీ వింటారని సీఎం అన్నారు. మంత్రులు కూడా ప్రజలు చెప్పే విషయాలను శ్రద్ధగా విని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. నాయకుడు ప్రజల మాట వింటేనే ఎక్కువకాలం జనంలో ఉండగలరని పేర్కొన్నారు. కేబినెట్ నిర్ణయాలను కలెక్టర్లకు వివరించి క్షేత్రస్థాయిలో సమీక్షించాలని చెప్పారు.

స్వయం ఉపాధి సంఘాల వద్ద ఉన్న రూ.30,000 కోట్ల కార్పస్ నిధులను ప్రస్తావిస్తూ మిగిలిన గ్రూపులను కూడా ఆ స్థాయికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. కుప్పంలో ఇజ్రాయెల్ సాంకేతికతతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలన్న తన ఆలోచనను గుర్తు చేసిన చంద్రబాబు, అదే సాంకేతికతను మోదీ గుజరాత్‌లో విజయవంతంగా అమలు చేయించారని తెలిపారు. కేబినెట్‌కు నలుగురు మంత్రులు గైర్హాజరైన అంశంపై మీడియా కథనాలను సీఎం ప్రస్తావించారు. అమాత్యులు రాకపోవడానికి కారణాలు తనకు తెలుసని, ఇకపై అన్ని విషయాలను మీడియాకు స్పష్టంగా వివరించాలని ముఖ్యమంత్రి సూచించారు.

మరోవైపు సీఎం చంద్రబాబుతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. రాజధానిలో కేటగిరి–4, ఎండోమెంట్ భూముల అంశంపై చర్చించారు. వీటిపై స్పందించిన ముఖ్యమంత్రి భూములకు సంబంధించిన న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత మరోసారి తన దృష్టికి తీసుకురావాలని నారాయణకు తెలిపారు.

## ఓటర్ల జాబితాపై ప్రత్యేక డ్రైవ్

-మొదటిపేజీ తరువాయి

జూలై, 2026 వరకు ఇంటింటి పర్యటన చేశారు. మరణం, శాశ్వత నివాస మార్పు, బహుళ నమోదులు, ఆచూకీ తెలియకపోవడం, ఇతర కారణాల వల్ల మొత్తం 44.89 లక్షల మంది ఓటర్లు వారు ఇచ్చిన చిరునామాలలో కనబడలేదని నివేదించారు. బీఎల్ఓలు ఇంటింటికీ గణన పూర్తి చేసి తర్వాత 3.71 కోట్ల మంది ఓటర్లతో కూడిన ముసాయిదా ఓటర్ల జాబితాలను జూలై 31న రాష్ట్రంలో ప్రచురించారు. ఏ ఒక్క

# వేదాంతపురంజిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ...

**చదువుతో పాటు క్రీడల్లోనూరాణించాలి**

**రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్, కొవ్వాసు జగదీశ్వరి..**

**పోలవరం మీ వార్త అక్టోబర్ 7** కొయ్యలగూడెం మండలం వేదాంతపురం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రిని పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్, పోలవరం నియోజకవర్గం టీడీపీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు.విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, పాఠశాల స్థాయి నుంచే ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నేడు పి 4 లో బంగారు కుటుంబం లో భాగంగా అవసరమైన క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆమె మాట్లాడి చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు.క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, టీమ్ స్పిరిట్‌ను పెంపొందిస్తాయని జగదీశ్వరి



పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.క్రీడా సామగ్రి అందడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ జగదీశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొయ్యలగూడెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పారేపెల్లి రామారావు సీనియర్ నాయకులు రైతు సంఘం అధ్యక్షుడు పరిమి రాంబాబు టెలికాం డైరెక్టర్ శుభానీ సొసైటీ అధ్యక్షులు కొనే శ్రీనివాస్, జనసేన నాయకులు అప్పన్న ప్రసాద్ , గేల్లాం అప్పారావు, తెలుగు మహిళా నాయకులు పద్మ, మాజీ ఉప



సర్పంచ్ వాముశెట్టి మధు, విఆర్ఓ సంఘం అధ్యక్షుడు అడపా రాంబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉప్పాటి వెంకట రావు, పోలవరం నియోజకవర్గం ఎస్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కురుసం దుర్గారావు, రామానుజపురం గ్రామ కమిటీ అధ్యక్షులు యరమళ్ళ రాజు, అడపా నాగేశ్వర రావు, మళ్ళా బత్తుల చిన్నరాజు,మాసవరపు రాంబాబు, ఎస్సీ,ఎస్టీ, విజిలెన్స్ మెంబర్ సోదే ముక్కయ్య, బుజ్జి దొర,శ్రీనుదొర, నరేష్ చౌదరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహనాలను స్టేషన్‌కు తరలించి నంబర్ ప్లేట్లు బిగింపు

**వాహనదారులకు కౌన్సెలింగ్,జరిమానాలు**

**జంగారెడ్డిగూడెం: అక్టోబర్ 7 ( మీ వార్త ప్రతినిధి ):** నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలపై సీఐ సుభాష్ ఎస్సై కుటుంబరావు ప్రత్యేక చర్యలు చేపట్టారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలను గుర్తించిన సి ఐ తో పాటు ఎస్సై స్వయంగా వాటిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి, వాహనదారుల సమక్షంలో నంబర్ ప్లేట్లు బిగించేలా చర్యలు తీసుకున్నారు. నంబర్ ప్లేట్లు బిగించే ప్రక్రియను సిఐ సుభాష్ ఎస్సై కుటుంబరావు దగ్గరుండి పర్యవేక్షించారు. వాహనదారులతోనే నంబర్ ప్లేట్లు బిగింపజేస్తూ, ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాల్సిన అవసరాన్ని వారికి వివరించారు. నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే సమస్యలు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై వాహనదారులకు అవగాహన కల్పించారు.అనంతరం నిబంధనలు పాటించని వాహనదారులకు సీ ఐ సుభాష్ ఎస్సై కుటుంబరావు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇకపై నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై జరిమానాలు కూడా విధించారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాల విషయంలో కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా, వాహనాలను స్టేషన్‌కు తీసుకువచ్చి అక్కడే నంబర్ ప్లేట్లు బిగించేలా చర్యలు తీసుకోవడం ద్వారా సీ ఐ సుభాష్ ఎస్సై కుటుంబరావు ప్రత్యేక శ్రద్ధ చూపించారు.



వాహనదారుల్లో నిబంధనలపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు

# కాంట్రాక్టు వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమ్మెకు ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు మద్దతు

**రెగ్యులరైజేషన్ చేయాలి.. అప్పటివరకు 100 శాతం గ్రాస్ వేతనం చెల్లించాలి**

**కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి**

విశాఖపట్నం: రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మెకు వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు గారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో ఫోన్‌లో మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.
ఏళ్ల తరబడి వైద్య ఆరోగ్యశాఖలో కీలకమైన సేవలు అందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ఇప్పటికైనా రెగ్యులర్ చేయాలని ఆయన అన్నారు. రెగ్యులరైజేషన్ జరిగే వరకు 100 శాతం గ్రాస్ వేతనం చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.
రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14,600 మంది కాంట్రాక్టు వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు పనిచేస్తుండగా, అల్లూరి సీతారామరాజు జిల్లాలో సుమారు 450 మంది కాంట్రాక్టు ఉద్యోగులు సేవలందిస్తున్నారని తెలిపారు. స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఇతర పారామెడికల్ సిబ్బంది చాలాకాలంగా తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు హెల్త్ కార్డులు, జ్యూఖీ సౌకర్యాలు, రిక్వెస్ట్ మరియు మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. తమ న్యాయమైన హక్కుల కోసం ప్రశ్నిస్తున్న ఉద్యోగులను టెర్మినేషన్ పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని డా.కుంభా రవిబాబు గారు అన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా సంవత్సరాల తరబడి సేవలు చేయిస్తున్న కాంట్రాక్టు విధానంపై ప్రభుత్వం పునరాలోచించాల్సిన అవసరం ఉందన్నారు.



కాంట్రాక్టు ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు న్యాయమైనవేనని, వారి తరపున శాసనమండలిలో గళం వినిపిస్తానని డా.కుంభా రవిబాబు గారు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించి, సమ్మెను ముగిసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం డివిజనల్ ఇరిగేషన్ ఆఫీస్ వద్ద ధర్నా

**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 7 (:మీ వార్త ప్రతినిధి ):** ఎర్ర కాలువ మిగులు భూముల్లో సాగు చేస్తున్న దళిత పేద గిరిజనులపై దాడి చేసిన బుద్దాల పుల్లారావు బండారి సూరిబాబు మరో 30 మంది అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డివిజన్ ఇరిగేషన్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు.మిగులు భూముల్లో పేదలకు సాగు హక్కు కల్పించాలని పేదలు వేసుకున్న పంటలకు రక్షణ కల్పించాలని మహిళలపై దాడి చేసిన వారిని తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భూస్వాములు భూముల్లో రాకుండా నిర్మూలించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా నాయకులు గుడెల్లి వెంకటరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన పి రామకృష్ణ మాట్లాడుతూ పేదలు దళితులు గిరిజనులు సాగు చేసుకుంటున్నా ఎర్ర కాలువ రిజర్వాయర్ మిగులు భూములకు ఎక్స్‌ఎల్ పట్టాలు ఇవ్వాలని కోరారు గత 15 ఏళ్ల నుండి పేదలు పోరాడుతున్న ఇరిగేషన్ అధికారులకు కళ్ళకు కనబడడం లేదా అని ప్రశ్నించారు పేదలు అడుగుతున్న భూములకు హక్కులు కల్పించాల్సింది పోయి భూస్వాములు ఇచ్చే లంచాలకు ఇరిగేషన్ అధికారులు తెగమరిగి పేదలకు గిరిజనులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. టీ నర్సాపురం మండలంలో గిరిజన మహిళలపై భూస్వాముల దాడిని ఖండించకపోవడం సిగ్గుచేటన్నారు గిరిజన మహిళ పట్ల దాడి చేసి అసభ్యకరంగా మాట్లాడారని ఏ పోలవరం గ్రామస్తులైన యాగంటి సీతా మరియు పేద మహిళ లపై దాడి చేసిన బుద్దాల పుల్లారావు ఆయన అనుచరులపై ఎస్సీ ఎస్టీ అట్రాస్టీ ఆర్ట్ కింద కేసు కట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భూమిలేని పేదలు దళితులు గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూములకు హక్కు పత్రాలు కల్పించాలని కోరారు ఇరిగేషన్ భూముల్లో అక్రమంగా మట్టి తోలకాలు జరిపిన వారి పైన నేటికీ చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇరిగేషన్ భూముల్లో ఉన్న చెట్లు నరికి అమ్ముకొని లాభాలు పొందిన భూస్వాములపై నేటికీ కేసులు పెట్టకపోవడం దుర్మార్గం అన్నారు దీన్నిబట్టే భూస్వాములు ఇరిగేషన్ అధికారులు కుమ్మక్కై ఇరిగేషన్ భూములను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇరిగేషన్ అధికారుల వ్యవహారంపై జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు ఇరిగేషన్ అధికారులు భూస్వాములు కుమ్మక్కై ఎర్రకాలు మిగులు భూముల్లో పేదల సాగు చేసుకుంటున్నా భూములను సాగు చేసుకోకుండా అడ్డుకోవడం దుర్మార్గమన్నారు ప్రజాస్వామ్యబద్ధంగా హక్కులు ఉండి వారి హక్కులను కాపాడాల్సిన అధికారులే చట్టాలను దిక్కరించే వివరిస్తున్నారని మండిపడ్డారు ఎప్పటికైనా ప్రభుత్వము అధికారులు ఆలోచించి పేదలకు న్యాయం చేయాలని కోరారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటానికి సన్నద్ధమవుతామని హెచ్చరించారు ఈ ధర్నాకి మద్దతుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్ లింగరాజు మాట్లాడుతూ బుద్ధాల




పుల్లారావుని బండారి సూరిబాబు,బండారి సుబ్బారావు తదితరులను వెంటనే అరెస్ట్ చేయాలని అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన దళిత పేద మహిళ పట్ల వృక్షణారహితంగా వ్యవహరించిన వారిపై ఎస్సీ ఎస్టీ అరెస్ట్ కింద కేసు కట్టి గిరిజన మహిళలకు న్యాయం చేయాలని కోరారు. గిరిజన చట్టాలను అమలు చేయాలని దళితులకు పేదలకు గిరిజనులకు హక్కులు కల్పించాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం లో జరుగుతున్న పోరాటాలకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు అనంతరం ఇరిగేషన్ ఏఈ అనిల్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏ ఈ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు లేనిపక్షంలో భూస్వాములే మళ్లీ వ్యవసాయాలు చేస్తుంటే అధికారులు వారికి సానుకూలంగా వ్యవహరిస్తుంటే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం టీ నర్సాపురం మండలాలలో ఉన్న పేదలనంత ఐక్యం చేసి ఇరిగేషన్ ఆఫీస్ కాడ వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. రిలే దీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు యాగంటి సీత, ఎం జీవరత్నం, మడకం సుధారాణి, ఎం బాలరాజు ఏలేటి విశ్వేశ్వరరావు, బొక్క వెంకటేష్, నరేడ్ల నాగేశ్వరరావు, పార్వతీ, దుర్గమ్మ చెల్లమ్మ,రామలక్ష్మి, కుమారి మరో రెండు వందల మంది భూములు లేని పేదలు తదితరులు పాల్గొన్నారు

## ఆటోలో మర్చిపోయిన విద్యార్థి బ్యాగ్‌ను గుర్తించి తిరిగి అందజేసిన బందరు ట్రాఫిక్ పోలీసులు



**మచిలీపట్నం అక్టోబర్ 7(మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నం నగరంలో ఆటోలో విద్యార్థి మర్చిపోయిన బ్యాగ్‌ను ట్రాఫిక్ పోలీసులు గుర్తించి, దానిని సురక్షితంగా సంబంధిత విద్యార్థికి తిరిగి అందజేశారు. బందరు ట్రాఫిక్ సీఐ శ్రీ నున్న రాజు గారి పర్యవేక్షణలో ట్రాఫిక్ సిబ్బంది చొరవ తీసుకుని, ఆటోను ట్రేస్ చేసి విద్యార్థికి సంబంధించిన బ్యాగ్‌ను గుర్తించారు. అనంతరం బ్యాగ్‌ను సంబంధిత విద్యార్థికి సురక్షితంగా అందజేశారు.విద్యార్థి బ్యాగ్‌ను తిరిగి పొందడంతో ట్రాఫిక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల పట్ల బాధ్యత, సేవాభావంతో వ్యవహరించిన ట్రాఫిక్ పోలీసుల చర్యను అభినందించారు.
"ప్రజల భద్రతతో పాటు, ప్రజలకు అవసరమైన సమయంలో సహాయం అందించడం కూడా పోలీసుల బాధ్యత" అని సీఐ శ్రీ నున్న రాజు గారు తెలిపారు.బందరు ట్రాఫిక్ పోలీసుల సేవాభావానికి పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు .

## పెడన పట్టణంలో పారిశుద్ధ్య వాహనాలు ప్రారంభం

**ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్**



**పెడన అక్టోబర్ 7(మీ వార్త ప్రతినిధి)** పెడన పట్టణ మున్సిపల్ కార్యాలయంలో రూ.12.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 19 తోపుడు బండ్లు, ట్రాక్టర్ ట్రక్కును పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు.పెడన పట్టణంలోని పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించేందుకు, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు తెలిపారు. పట్టణ పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణలో మున్సిపల్ సిబ్బంది మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, సంబంధిత ఇన్‌చార్జ్‌లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు ను కలిసిన టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం, అక్టోబర్ 07 ( మీ వార్త ప్రతినిధి )**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో కలిసి యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిశారు. ఇటీవల పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్‌లో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన పుప్పాల వినయ్ కుమార్ , పుప్పాల రాజ్ కుమార్ కుటుంబాల పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధిత కుటుంబాలకు త్వరలోనే ఎక్స్‌గ్రేషియా అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అదేవిధంగా నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి వినతిపత్రం సమర్పించారు.



## శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా

**అన్నదానం నిమిత్తం శ్రీ రాజులపాటి లక్ష్మీ నారాయణ 10కట్టల బియ్యం (250 కేజీల)**

**గుడివాడ అక్టోబర్ 7(మీ వార్త ప్రతినిధి)**శ్రీ మాత్రేనమః కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామం లో వెంచేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ది 18.10.26 ఆదివారం నాడు జరుగు అన్నదానం నిమిత్తం గుడివాడ వాస్తవ్యులు శ్రీ రాజులపాటి లక్ష్మీ నారాయణ 10కట్టల బియ్యం(250ఎస్త్ర) సమర్పించినారు వారిని దేవస్థానం చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్ రావు గారు, కార్య నిర్వహనాధికారి ఆకుల కొండలరావు గారు వారిని సత్కరించి ప్రసాదం అందజేసినారు.ది 18-10-2026 వ తేదీన జరుపు మహాఅన్న సమారాధనకి వస్తురూపేనా గాని ధన రూపేనా గాని విరాళములు అందించు వారు దేవాలయం వద్ద ఇచ్చి తగు రసీదు పొందవలసినది గా కోరుచున్నాము.



మన వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం

# కృత్తివెన్ను బూత్ యూనిట్ ఇన్చార్జి పిన్నెంటి రత్తయ్య అధ్యక్షతన సమావేశం

**కృత్తివెన్ను అక్టోబర్ 7(మీ వార్త ప్రతినిధి)** కృత్తివెన్ను మండలం మునిపెడ పంచాయితి లో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశం మేరకు ప్రతినెలా మొదటి బుధవారం జరిగే బూత్ యూనిట్ ఇన్చార్జి పిన్నెంటి రత్తయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి, యూనిట్ -32-పరిధిలోని 171,172,196,197,198,బూత్ కన్వీనర్లు మరియు క్లస్టర్ ఇన్చార్జి మరియ గ్రామ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు సమావేశం లో గ్రామలో ఉన్న సమస్యలు గురించి అలాగే ప్రభుత్వం మీద శాసన సభ్యులు మీద కొంతమంది పనికట్టుకుని విమర్స్ లు చేస్తున్నారు అని చర్చకు కు వచ్చింది మండల నాయకులు గ్రామనాయకులు సమిష్టిగా తిప్పికొట్టాలని అభిప్రాయం వ్యక్తం చేసారు ఎందుకంటే కొన్నిసార్లు ప్రక్రుతి కారణాలవల్ల ఇబ్బందులు వస్తాయని సూపర్ఎల్ నినో ప్రభావం తో వర్షాభావ పరిస్తితి తో వర్షాలుల లేనందున రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మాట వాస్తవం వాటిని ప్రతిపక్షం తమ స్వప్రయోజనాల కు వాడుకుని లబ్ది పొందాలని దుర్బుద్ధితో మన ప్రభుత్వం మీద నిందలు వేస్తారు కాబట్టి మనం మౌనంగా ఉండి మనల్ని కాదుకదా అని నిర్లక్షం చేస్తే ప్రజలు ప్రతిపక్షం చేసే విమర్సలు నిజం



అని నమ్మే ప్రమాదముందని కాబట్టి నాయకులు అందరు కలిసికట్టుగా ఉండి తిప్పికొట్టాలని అభిప్రాయపడ్డారు ,అలానే ప్రతి పార్టీ కార్యక్రంలో పాల్గొని పభుత్వం చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమం గురించి వివరిస్తు ప్రజలు అవసరాలను గుర్తిస్తూ ప్రజలతో మమేకమౌతు రాబోయే స్తానిక సంస్థలు ఎన్నికలో కూటమిగా నిలబడి విజయధుందుభి మ్రోగించాలి అలానే ప్రతిపక్షం పార్టీని మట్టికరిపించి మన శాసన సభ్యులు కు బహుమతి గా ఇవ్వాలని కోరారు,ఈకార్యక్రంలో క్లస్టర్ ఇన్చార్జి ,బూత్ కన్వీనర్లు దాసరి ఆదినారాయణ,గుమ్మళ్ళ రఘు,కాకర బాలసౌరి,పట్టపు రాంబాబు,పట్టపు సరస్వతిరావు,బత్తుల పూర్ణ,ప్రత్తి రాము,తోట జయబాబు,కాకర మోహన్ రావు,గంటా బాలమురళి కృష్ణ,జే వీ ఆర్ ,,ఒడిమే శాంతియ్య,ఒడిమే ప్రదీప్,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్పంతో దేశ అభివృద్ధికి మోడీ విశేష కృషి

## ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయంటే మోదీ పాలనే కారణం: ఎమ్మెల్యే ఆనందరావు






**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్,7** అమలాపురం పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్, జనసేన నాయకులు తాతాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమా, నల్లా పవన్, చంద్రమౌళి, మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయంటే అందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానాలు, పాలన ప్రధాన కారణమని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారత్ ప్రతిష్ట పెరుగుతోందని, ప్రపంచవ్యాప్తంగా నరేంద్ర మోదీకి గుర్తింపు పెరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగా జాతీయ రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రహదారులు, రైల్వేలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధితో దేశంలో కనెక్టివిటీ మరింత మెరుగు పడుతోందన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం లోని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహకరించడం వల్ల రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్రానికి మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనపై ఎమ్మెల్యే విమర్శలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి కంటే విధ్వంసానికి ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. రాజధాని నిర్మాణం, పోలవరం వంటి కీలక ప్రాజెక్టుల విషయంలో గత ప్రభుత్వం ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలను వివరించి, వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను కూటమి నాయకులు సమర్థవంతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి పథంలో కొనసాగాలంటే ప్రజల భాగస్వామ్యం అవసరమని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రాబోయే రోజుల్లో ఎన్డీయే కూటమి ఐక్యతను మరింత బలోపేతం చేసి, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చింతా శంకరమూర్తి, జనసేన నాయకుడు నల్లా శ్రీధర్, ఏడిద శ్రీను అయితా బత్తుల సుభాషిని, బీజేపీ గుంటూరు జిల్లా ఇన్చార్జ్ యాళ్ల దొరబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుమర్తి బేబీ రాణి, మోడీ సేవా కార్యక్రమాల కన్వీనర్ నాగిరెడ్డి సతీష్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు చీకరమెల్లి శ్రీనివాసరావు, సలాది వీరబాబు, జిల్లా అధికార ప్రతినిధి అరిగెల నాని, ఇళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సగ్గొండ పరిసర ప్రాంతాల్లో పెద్దపులి సంచారంపై ప్రజలకు పోలీసుల హెచ్చరిక -- అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి

**పోలవరం మీ వార్త అక్టోబర్ 7** పోలవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రగడపల్లి, లక్ష్మీనారాయణ దేవి పేట, రేపల్లెవాడ గ్రామం మరియు పోలవరం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు సమాచారం అందిన నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలవరం పోలీసులు సూచించారు. పెద్దపులి సంచారానికి సంబంధించిన సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని, సగ్గొండ మరియు పరిసర గ్రామాల ప్రజలు ఎవరూ కూడా ఒంటరిగా అడవి, పొలాలు, ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు లేదా నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసరమైన పని ఉన్న సందర్భాల్లో కూడా తప్పనిసరిగా గుంపులుగా మాత్రమే వెళ్లాలని కోరారు. గ్రామస్తులు ముఖ్యంగా తమ పశువులు, గొర్రెలు, మేకలు తదితర మూగజీవులను సాయంత్రం సమయానికి ఇంటికి లేదా సురక్షితమైన ప్రదేశాలకు తీసుకువచ్చి జాగ్రత్తగా సంరక్షించుకోవాలని సూచించారు. పశువులను రాత్రి సమయంలో బయట లేదా అడవి, ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో వదిలివేయరాదని తెలిపారు. అదేవిధంగా పిల్లలు, వృద్ధులు మరియు మహిళలు ఒంటరిగా బయటకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఉదయం మరియు సాయంత్రం వేళల్లో అవసరం లేకుండా పొలాలు, అడవి ప్రాంతాలు, ప్రాజెక్టు పరిసరాల్లో సంచరించవద్దని విజ్ఞప్తి చేశారు.

ఎవరైనా పెద్దపులి లేదా ఇతర క్రూరమృగం కనిపించినట్లు గుర్తించినట్లయితే దానికి దగ్గరగా వెళ్లకుండా, వెంటాడకుండా, రాళ్లు వేయకుండా, ఫోటోలు లేదా వీడియోలు తీయడానికి ప్రయత్నించకుండా, వెంటనే సురక్షితమైన ప్రదేశానికి చేరుకోవాలని సూచించారు. పెద్దపులి సంచారానికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే తెలియజేయండి ఎవరైనా పెద్దపులిని చూసినట్లయితే, పెద్దపులి సంచారానికి సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసినట్లయితే, పాదముద్రలు లేదా ఇతర ఆనవాళ్లు కనిపించినట్లయితే, ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా వెంటనే పోలవరం పోలీసులకు సమాచారం అందించవలసిందిగా



కోరడమైనది.పోలవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ 9440796664
పోలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) 9440796663
ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు, నిర్ధారణ కాని సమాచారం లేదా పాత వీడియోలను నమ్మి భయాందోళనలకు గురికావద్దని పోలవరం పోలీసులు తెలిపారు. అధికారికంగా అందించే సూచనలు మరియు హెచ్చరికలను మాత్రమే పాటించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల భద్రతే అత్యంత ముఖ్యమని, పెద్దపులి సంచారంపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పోలవరం పోలీసులు తెలిపారు. గ్రామస్తులందరూ పోలీసు మరియు అటవీశాఖ అధికారుల సూచనలను పాటిస్తూ, అప్రమత్తంగా ఉండి సహకరించాలని కోరారు.ప్రజలకు ముఖ్య సూచనలు:-
ఎవరూ ఒంటరిగా అడవి, పొలాలు లేదా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలకు వెళ్లవద్దు.
- అవసరమైతే మాత్రమే గుంపులుగా వెళ్లాలి.
- పిల్లలు మరియు వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దు.
- పశువులను సాయంత్రానికి ఇంటికి లేదా సురక్షితమైన ప్రదేశాలకు తీసుకురావాలి.
- రాత్రి సమయంలో పశువులను బయట వదిలివేయవద్దు.
- పెద్దపులి కనిపించినట్లు సమాచారం వస్తే దానికి దగ్గరగా వెళ్లకూడదు లేదా వెంటాడకూడదు.
- పెద్దపులి సంచారానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఎస్ఐ 9440796664 లేదా సీఐ 9440796663కు సమాచారం అందించాలి.
- వదంతులను నమ్మవద్దు, నిర్ధారించని సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయవద్దు.

# ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కి అభినందనలతో "సేవా జ్యోతి యాత్ర"



**పెడన అక్టోబర్ 7(మీ వార్త ప్రతినిధి)** పెడన మండలం నందమూరు గ్రామం నుండి పెడన తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి అభినందనలు తెలియజేస్తూ నిర్వహించిన "సేవా జ్యోతి యాత్ర" లో భాగంగా పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు మాట్లాడుతూ. శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు, ప్రపంచ స్థాయిలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ఎనలేని కృషి చేశారని కొనియాడారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు, అభివృద్ధి అవకాశాలు రావడంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని, రాష్ట్ర అభివృద్ధికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ నరేంద్ర మోదీ గారికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని "సేవా జ్యోతి యాత్ర"ను విజయవంతం చేశారు.

# గున్నమామిడి రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి.

## ఏపీఎస్ మండల అధ్యక్షులు సోమేల స్వామి డిమాండ్.



**అనంతగిరి,అక్టోబర్ 7 ( మీ వార్త )** శంకుస్థాపన చేసి రోజులు గడుస్తున్నా గున్నమామిడి గ్రామ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంపై ప్రజా ప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించాలని ఏపీఎస్ అనంతగిరి మండల అధ్యక్షులు సోమేల స్వామి మరియు గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని పెదబిడ్డ పంచాయతీ గున్నమామిడి గ్రామంలో నిలిచిపోయిన రోడ్డు పరిస్థితిని సోమేల స్వామి స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గున్నమామిడి గ్రామంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరిగి రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభం కాలేదని మండిపడ్డారు.సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల నిత్యం ప్రజలు,రైతులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అత్యవసర సమయాల్లో ప్రయాణాలు నరకప్రాయంగా మారాయని స్థానికులు ఈ సందర్భంగా గుమిగూడి తమ నిరసనను వ్యక్తం చేశారు.ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు కేవలం శంకుస్థాపనలకే పరిమితం కాకుండా,ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ వెంటనే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.పంటలను మార్కెట్‌కు తరలించలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,ప్రజల సమస్యను పరిష్కరించి త్వరితగతిన రాకపోకలకు వీలుగా సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు పట్టుబట్టారు.తక్షణమే పనులు ప్రారంభించకపోతే గ్రామస్థులందరితో కలిసి నిరసనలు ఉధృతం చేస్తామని ఏపీఎస్ మండల అధ్యక్షులు సోమేల స్వామి హెచ్చరించారు.

# జంగారెడ్డిగూడెం రాజా హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

## ప్యాంక్రియాస్ సూడోసిస్ట్‌కు సిస్టోగ్యాస్ట్రోస్టమీ నిర్వహించిన డాక్టర్ రాజేష్ రెడ్డి





**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 7 ( మీ వార్త ప్రతినిధి )** జంగారెడ్డిగూడెంలోని రాజా హాస్పిటల్‌లో ప్యాంక్రియాస్‌లో ఏర్పడిన సూడోసిస్ట్‌కు సిస్టోగ్యాస్ట్రోస్టమీ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. రాజా హాస్పిటల్ సీఈవో, జనరల్ సర్జన్ డాక్టర్ ముప్పన రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు.ఇలాంటి శస్త్రచికిత్సలు సాధారణంగా విజయవాడ, విశాఖపట్నం వంటి పెద్ద నగరాల్లోని ఆసుపత్రుల్లో నిర్వహించాల్సి ఉంటుందని, అయితే జంగారెడ్డిగూడెంలోనే ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం విశేషమని తెలిపారు.అతి తక్కువ ఖర్చుతోనే ఈ అరుదైన శస్త్రచికిత్సను నిర్వహించినట్లు పేషెంట్ బంధువులు తెలిపారు. పెద్ద నగరాలకు వెళ్లకుండా జంగారెడ్డిగూడెంలోనే మెరుగైన వైద్యం అందడం తమకు ఎంతో ఉపయోగపడిందని వారు పేర్కొన్నారు.

పేషెంట్ బంధువులు మాట్లాడుతూ, "డాక్టర్ రాజేష్ రెడ్డి ఎంతో శ్రమించి మా ఆత్మీయుడి ప్రాణాన్ని కాపాడారు. ఆయనకు ఎప్పటికీ కృతజ్ఞతలు" అని తెలిపారు. జంగారెడ్డిగూడెంలోనే ఇటువంటి వైద్య సేవలు అందుబాటులో ఉండటం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.

# కాంట్రాక్టు వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమ్మెకు ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు మద్దతు.

**రెగ్యులరైజేషన్ చేయాలి..అప్పటివరకు 100 శాతం గ్రాస్ వేతనం చెల్లించాలి.**

**కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి.**

**అనంతగిరి/విశాఖపట్నం,అక్టోబర్ 7 ( మీ వార్త )** రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు,పారామెడికల్ సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మెకు వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ డా.కుంభా రవిబాబు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో ఫోన్‌లో మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఏళ్ల తరబడి వైద్య ఆరోగ్యశాఖలో కీలకమైన సేవలు అందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ఇప్పటికైనా రెగ్యులర్ చేయాలని ఆయన అన్నారు.

రాష్ట్రంలో 14,600 మంది

రెగ్యులరైజేషన్ జరిగే వరకు 100 శాతం గ్రాస్ వేతనం చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14,600 మంది కాంట్రాక్టు వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు పనిచేస్తుండగా,అల్లూరి జిల్లాలో సుమారు 450 మంది కాంట్రాక్టు ఉద్యోగులు సేవలందిస్తున్నారని తెలిపారు.స్టాఫ్ నర్సులు,ఫార్మసిస్టులు,ల్యాబ్ టెక్నీషియన్లు,హెల్త్ అసిస్టెంట్లు,ఏఎన్ఎంలు,ఇతర పారామెడికల్ సిబ్బంది చాలాకాలంగా తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.

మ్యాచువల్ ట్రాన్స్ఫర్ కల్పించాలి

కాంట్రాక్టు ఉద్యోగులకు హెల్త్ కార్డులు,ఈ పి ఎఫ్ సౌకర్యాలు,రిక్వెస్ట్ మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.విధి నిర్వహణలో ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.తమ న్యాయమైన హక్కుల కోసం ప్రశ్నిస్తున్న ఉద్యోగులను టెర్మినేషన్ పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని డా.కుంభా రవిబాబు అన్నారు.ఉద్యోగ భద్రత లేకుండా సంవత్సరాల తరబడి సేవలు చేయిస్తున్న కాంట్రాక్టు విధానంపై ప్రభుత్వం పునరాలోచించాల్సిన అవసరం ఉందన్నారు.కాంట్రాక్టు ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు



న్యాయమైనవేనని,వారి తరపున శాసనమండలిలో గళం వినిపిస్తానని డా.కుంభా రవిబాబు తెలిపారు.వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించి,సమ్మెను ముగిసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో సామాజిక సమరసతకు ప్రతీకగా భజన కార్యక్రమం

**భక్తి -- సామాజిక సమరసత -- సనాతన సంస్కృతి**

**మచిలీపట్నం అక్టోబర్ 7(మీ వార్త ప్రతినిధి)** సర్కిలపేట గ్రామంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో 07-10-2026 రాత్రి 7 గంటలకు భక్తిశ్రద్ధలతో సాష్టాంగ నమస్కారాలు మరియు భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని భజనలు నిర్వహించారు. మొత్తం 29 మంది మహిళలు కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సేవలో భాగస్వాములయ్యారు. భక్తిగీతాలు, భజనలు మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయ వాతావరణాన్ని సంతరించుకుంది.ఆలయ కార్యక్రమాల ద్వారా సమాజంలోని వివిధ వర్గాలను ఒకే వేదికపైకి తీసుకురావడం, పరస్పర ఆత్మీయతను పెంపొందించడం, సనాతన ధర్మ సంప్రదాయాల పట్ల భక్తి భావాన్ని బలోపేతం చేయడం సామాజిక సమరసతకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఆలయం కేవలం పూజా స్థలం మాత్రమే కాకుండా సమాజాన్ని ఏకం చేసే ఆధ్యాత్మిక కేంద్రంగా ఉండాలని, మహిళలు, యువత మరియు కుటుంబాలు ఆలయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు శ్రీ



జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీ అయ్యప్ప, శ్రీ కూనపురెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించడంలో సహకరించారు.నూతన వస్త్రాల అందజేతఈ సందర్భంగా వి హెచ్ పి కృష్ణ జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ అమ్మవారికి సమర్పించిన నూతన వస్త్రాలను లక్కీ డ్రా ద్వారా ఎంపికైన శ్రీమతి రజనికి అందజేశారు.భక్తులందరినీ ఆలయ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం, మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, భక్తి కార్యక్రమాల ద్వారా సామాజిక సమరసతను బలోపేతం చేయడం లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

విశ్వహిందూ పరిషత్

కృష్ణ జిల్లా

# మానవత్వం చాటుకున్న ఎగువ శోభ పంచాయతీ జనసేన కార్యదర్శి కొర్ర మోహన్ చంద్ర.

**రోడ్డుపక్కన దొరికిన రూ.30 వేల విలువైన సెల్‌ఫోన్‌ను యజమానికి అప్పగింత**

**నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన జనసేన నాయకుడు..అభినందించిన ఫోన్ యజమాని**

**అనంతగిరి,అక్టోబర్ 7 ( మీ వార్త )** ప్రస్తుత కాలంలో రోడ్డుపై విలువైన వస్తువు కనిపిస్తే సొంతం చేసుకోవాలనే ఆలోచన చేసే వారు కొందరు ఉంటారు.అయితే తనకు చెందని వస్తువు ఎంత విలువైనదైనా అది సొంతం కాదని,దాన్ని అసలైన యజమానికి తిరిగి అందించాలనే ఆలోచనతో వ్యవహరించిన ఎగువ శోభ పంచాయతీ జనసేన పార్టీ కార్యదర్శి కొర్ర మోహన్ చంద్ర తన నిజాయితీతో మానవత్వాన్ని చాటుకున్నారు. అరకు వెళ్లే ప్రధాన రహదారి మార్గంలో సుమారు రూ.30 వేల విలువైన సెల్‌ఫోన్ రోడ్డుపక్కన పడి ఉండటాన్ని అటుగా వెళ్తున్న కొర్ర మోహన్ చంద్ర గమనించారు.వెంటనే ఆ సెల్‌ఫోన్‌ను తీసుకున్నప్పటికీ,దాన్ని తన వద్ద ఉంచుకోవాలనే ఆలోచన చేయకుండా అసలైన యజమానికి ఎలా చేరవేయాలనే దానిపై దృష్టి పెట్టారు.ఫోన్‌కు ఎవరైనా కాల్ చేస్తారేమోనని



ఎదురుచూస్తూ, వచ్చిన కాల్‌కు స్పందించి ఫోన్ యజమానితో మాట్లాడారు.అనంతరం సెల్‌ఫోన్ తనదేనని నిర్ధారించుకున్న యజమానిని తన సొంత గ్రామమైన బీసుపురం గ్రామానికి పిలిపించి, ఎలాంటి ఆలస్యం చేయకుండా ఆ ఫోన్‌ను అతని చేతుల్లో పెట్టారు.తన విలువైన సెల్‌ఫోన్ తిరిగి దొరకడంతో ఆనందానికి గురైన యజమాని కొర్ర మోహన్ చంద్రకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ రోజుల్లో ఇలాంటి నిజాయితీ, మానవత్వం చాలా అవసరమని,ఫోన్‌ను తనకు తిరిగి అందించినందుకు ఆయనను అభినందించారు.

**పార్టీ సేవల్లోనూ ముందుండే మోహన్ చంద్ర**

కొర్ర మోహన్ చంద్ర కేవలం ఈ ఘటనతోనే కాకుండా,జనసేన పార్టీ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ పార్టీ కోసం సేవలు అందిస్తున్నారు.జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు చిట్టం మురళి నాయకత్వంలో, మండలంలోని పార్టీ కార్యక్రమాలు,ప్రజా సమస్యలు,పార్టీ బలోపేతానికి సంబంధించిన కార్యక్రమాల్లో మోహన్ చంద్ర తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ వస్తున్నారు.పార్టీ సిద్ధాంతాలతో పాటు వ్యక్తిగత జీవితంలోనూ నిజాయితీ,బాధ్యత,మానవత్వాన్ని పాటించడం ద్వారా జనసైనికులు ప్రజలకు ఆదర్శంగా నిలవాలని మోహన్ చంద్ర చేసిన ఈ సంఘటన మరోసారి చాటి చెప్పింది.

# ఏలేశ్వరంలో 22వ రోజుకి చేరుకున్న వీఆర్ఏల సహాయ నిరాకరణ ఉద్యమం.

**పత్తిపాడు నియోజకవర్గం.**

**ఏలేశ్వరం; అక్టోబర్ 07(మీ వార్త విలేకరి)** ఏలేశ్వరం పట్టణంలో స్థానిక మండల తహసిల్దార్ వారి కార్యాలయం వద్ద వీఆర్ఏలు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ కొనసాగిస్తున్న సహాయ నిరాకరణ ఉద్యమం ఈరోజు 22వ రోజుకు చేరింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండల వీఆర్ఏలు మాట్లాడుతూ, వీఆర్ఏలు 10 ఏళ్లకు పైగా కేవలం 10000 రూపాయలు జీతంతోనే కుటుంబాలని అతి కష్టం మీద నెట్టుకొస్తున్నారని, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల, తాము చాలా దారుణంగా ఇబ్బంది పడవలసి వస్తోందని,




వీఆర్ఏలకు పే స్కేల్ వర్తింపజేయాలని , అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్స్ కల్పించాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని, ఈ సందర్భంగా తమ డిమాండ్లను తెలియజేశారు. ఈ సహాయ నిరాకరణ ఉద్యమంలో ఏలేశ్వరం మండలంలోని గ్రామీణ రెవెన్యూ సహాయకులు అందరూ పాల్గొన్నారు.

## ఈనెల 11 నుంచి మావుళ్ళమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు

**లి ఉత్సవాల బుక్ లెట్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం ; అక్టోబర్ 7 మీ వార్త జిల్లా ప్రతినిధి.** భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలు జరుగుతాయని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. బుధవారం భీమవరం ఎమ్మెల్యే నివాసం వద్ద దసరా ఉత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించారు. అమ్మవారికి ఈనెల 11 నుంచి 20 వ తేది వరకు ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేస్తారని, భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలన్నారు. ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ మాట్లాడుతూ 10 రోజులుపాటు అమ్మవారి ఆలయంలో దసరా మహోత్సవాలు జరుగుతాయని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక సౌకర్యాలను క్యూ లైన్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల 22న అన్న సమారాధన జరుగుతుందన్నారు. ఆలయ చైర్మన్ బోండాడ నాగ భూషణం, ప్రధానార్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ, పాలకవర్గ సభ్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె పండగతో గ్రామాల్లో రూపురేఖలు మార్పు

**భీమవరం మండలం తోకతిప్ప, నాగిడిపాలెం, దెయ్యలతిప్ప, రామాయణం పురం, దిరుసుమర్రు, యనమదుర్రు గ్రామంలో పల్లె పండగ 3.0 లో భాగంగా పలు రోడ్లకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే అంజిబాబు**





**భీమవరం ; అక్టోబర్ 7 మీ వార్త జిల్లా ప్రతినిధి.** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచి పల్లెలకు కొత్త రూపు తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. బుధవారం భీమవరం మండలంలోని తోకతిప్ప, నాగిడిపాలెం, దెయ్యల తిప్ప, కోమటితిప్ప నార్త్, రామాయణం పురం, దిరుసుమర్రు, యనమదుర్రు గ్రామంలో పల్లె పండగ 3.0 లో భాగంగా పలు రోడ్లకు శంకుస్థాపనలు, పలు సీసీ రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, ఇదే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అంజిబాబును గ్రామస్తులు సత్కరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, గ్రామస్థులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, ప్రజల సౌకర్యార్థం.. నరసాపురంలో నూతన 'ఉప ఖజానా కార్యాలయం' ప్రారంభం!





**నరసాపురం అక్టోబర్ 7 మీ వార్త జిల్లా ప్రతినిధి.** బుధవారం నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఉప ఖజానా కార్యాలయాన్ని (ాబఎ- ంతీఘుంబతీఎ ాటటఱఎవ)' రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు మరియు ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడానికే ఈ నూతన కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. పరిపాలనా వికేంద్రీకరణ, జవాబుదారీతనంతో కూడిన సేవల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు.

## ముదునూరి మురళీ కృష్ణంరాజు ని పరామర్శించిన వైసీపీ నాయకులు



**నరసాపురం,అక్టోబర్ 7మీ వార్త జిల్లా ప్రతినిధి.** నరసాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పరిశీలకులు రాష్ట్ర అధికార ప్రతినిధి ముదునూరి మురళీకృష్ణ మారాజు తండ్రి ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా పత్తిపాడు నియోజకవర్గ ధర్మవరం వారి నివాసం వద్ద పెద్దకర్మ కార్యక్రమం సందర్భంగా దివంగత ముదునూరి రామరాజు చిత్రపటానికి ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాగంటి సత్యనారాయణ, పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పప్పుల రామారావు అయన తండ్రి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు .

## అక్టోబర్ 9న నరసాపురం ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమం

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**నరసాపురం అక్టోబర్ 7 మీ వార్త జిల్లా ప్రతినిధి.** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఒక నెల, ఒక నియోజకవర్గం, నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా నర్సాపురం నియోజకవర్గంలో మూడవ ప్రత్యేక పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని అక్టోబర్ 9వ తేదీన శుక్రవారం నరసాపురం ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 9:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డివిజన్ మున్సిపాలిటీ మండల స్థాయి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు నర్సాపురం నియోజవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ రాష్ట్ర, జిల్లా కమిటీల్లో తాడేపల్లిగూడెం నేతలకు కీలక పదవులు

అభినందించిన నియోజకవర్గం ఇంచార్జ్ వడ్డీ రఘురాం నాయుడు



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 07 (మీ వార్త ప్రతినిధి)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీల్లో తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి చెందిన పలువురికి కీలక పదవులు దక్కాయి. దీంతో స్థానిక వైసీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండుబోగుల నాగేశ్వరరావు, స్టేట్ జాయింట్ సెక్రటరీ, గుండుమోగుల బలుసులరావు, రాష్ట్ర రైతు విభాగం జనరల్ సెక్రటరీ నల్లమిల్లి విజయ ఆనంద్ రెడ్డి, సెక్రటరీ కర్రి ఎస్.ఆర్.ఎస్. రెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రటరీ కలిశెట్టి తాతారావు, జాయింట్ సెక్రటరీ వీరమల్లు సుబ్రహ్మణ్యం,రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీలు కొండేల్లి రాజేష్, లంకా రాజశేఖర్,గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ ఇందుకూరి శ్రీనివాసరాజు, పంచాయతీరాజ్ వింగ్ సెక్రటరీ మాకరాజు సతీష్, జాయింట్ సెక్రటరీ కోనేటి దానయ్య, పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రటరీ వెలనాటి వీర వెంకట సత్యనారాయణ లను నియమిస్తున్నట్లు పార్టీ అధిష్టానం బుధవారం ఉత్తర్వులను జారీ చేసింది.ఈ సందర్భంగా నూతన పదవులు పొందిన నేతలు తాడేపల్లిగూడెం వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి వడ్డి రఘురాం నాయుడును కలిశారు. పార్టీ అధినేత వై.ఎస్. జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు. వడ్డీ రఘురాం వారిని అభినందించారు.వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ, పదవులు అనేవి బాధ్యతలేనని, కార్యకర్తలంతా ఐక్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## పెడన నియోజకవర్గంలో ఆపన్నహస్తం

బాధితుల కన్నీళ్లు తుడిచిన ముఖ్యమంత్రి సహాయ నిధి





**పెడన అక్టోబర్ 7(మీ వార్త ప్రతినిధి)** పెడన నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులు మరియు అత్యవసర వైద్య సేవలకు సంబంధించిన లెటర్ ఆఫ్ క్రెడిట్ పత్రాలను ఈరోజు పెడన తోటమూల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాధితులకు అందజేసిన పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు.. కంటినిండా కన్నీరు, గుండెనిండా నిరాశ, వైద్య ఖర్చుల భారంతో కుంగిపోతున్న పేద కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం కొండంత అండగా నిలిచింది. నియోజకవర్గంలోని బంటుమిల్లి, కృతివెన్ను, పెడన, గూడూరు మండలాలకు చెందిన 71 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 59,45,468/- విలువైన చెక్కులు అందజేయడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు నిరుపేదల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ శరవేగంతో సీఎం సహాయ నిధి మంజూరు చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. 'ప్రజల ఆరోగ్యం-ప్రభుత్వ బాధ్యత' అనే సంకల్పంతో ఆయన అందిస్తున్న ఈ సాయం వేలాది కుటుంబాలకు ప్రాణదాతగా మారుతోంది. మరోవైపు, నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు నిరంతరం ప్రజాసేవలోనే గడుపుతూ, బాధితుల ఆర్తనాదాలకు తక్షణమే స్పందిస్తున్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆరోగ్య సమస్య వచ్చినా, పెద్ద దిక్కుగా నిలబడి, సకాలంలో సి ఎమ్ ఆర్ ఎఫ్ మరియుఎల్ ఓ సి లు అందేలా ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చేస్తున్న కృషిని స్థానిక ప్రజలు కొనియాడుతున్నారు. "మా కష్టాలు చూసి తపించిపోయి, మాకు ఈ సాయం అందేలా చేసిన ఎమ్మెల్యే గారికి రుణపడి ఉంటాం" అంటూ లబ్ధిదారులు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ రోజు పంపిణీ చేసిన 55 సంక్షేమ చెక్కులు మరియు 16 వైద్య ఎల్.ఓ.సిలు పెడన నియోజకవర్గ నిరుపేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచాయి.

## జీవితం విలువైనది -- డ్రగ్స్ మహమ్మారికి బలి చేయొద్దు -- ఎస్ ఐ. వెంకటేశ్వరరావు.




**రౌతులపూడి అక్టోబర్ 7:( మీ వార్త న్యూస్ ప్రతినిధి )** రౌతులపూడి పోలీస్ అధికారి జి వెంకటేశ్వరరావు మండల వ్యాప్తంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ ప్రజలలో డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ చైతన్య పరుస్తున్నారు. మండలంలోని ఎన్ ఎన్ పట్నం గ్రామంలో ఆయన తన సిబ్బందితో కలిసి డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జీవితం ఎంతో విలువైనదని దానిని డ్రగ్స్ అనే మహమ్మారికి బలి చేయవద్దని ఆయన యువతకు సూచించారు. మరి ముఖ్యంగా యువత డ్రగ్స్ వైపు ఆకర్షితులవుతున్నారని దానితో వారి బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని ఎస్ ఐ. వెంకటేశ్వరరావు ప్రజల కావాలను కల్పించారు. డ్రగ్స్ అనే మహమ్మారి యువత కలలను ఆరోగ్యాన్ని నాశనం చేయడంతో పాటు మానవ సంబంధాలను చెడుగొడుతుందని ఆయన ప్రజలకు వివరించారు. అంతేకాక యువతను నేరాలకు పాల్పడే విధంగా ప్రేరేపిస్తుందని ఆయన సూటిగా ప్రజలకు వివరించారు. మనిషి ఆరోగ్యంగా సమాజంలో గౌరవంగా ఉండాలి అంటే యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. మంచి సమాజం నిర్మించాలంటే యువత డ్రగ్స్ కు వ్యతిరేక పోరాటం చేయాలని ప్రజలలో అవేర్నెస్ తీసుకువచ్చే బాధ్యత కూడా యువతకు ఉందని ఈ సందర్భంగా వెంకటేశ్వర అన్నారు. సిబ్బంది సూరిబాబు, ఉదయ్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు

## వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగుల ఆందోళన కు న్యాయవాదులు, ప్రజా సంఘాలు మద్దత్తు

తమ డిమాండ్లు నెరవేర్చేవరకు నిరసన కొనసాగిస్తాం : కాంట్రాక్టు ఉద్యోగులు







**కాకినాడ : అక్టోబర్ 7 (మీ వార్త ప్రతినిధి ):** రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మెకు న్యాయవాదులు తో పాటు పలు ప్రజా సంఘాలు మద్దత్తు తెలిపాయి . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిరసన శిబిరం వద్ద పలువురు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.
ఏళ్ల తరబడి వైద్య ఆరోగ్యశాఖలో కీలకమైన సేవలు అందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ఇప్పటికైనా రెగ్యులర్ చేయాలని, రెగ్యులరైజేషన్ జరిగే వరకు 100 శాతం గ్రాస్ వేతనం చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అని న్యాయవాదులు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చాలాకాలంగా తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.కాంట్రాక్టు ఉద్యోగులకు హెల్త్ కార్డులు, ఇ పి ఎఫ్ సౌకర్యాలు, రిక్వెస్ట్ మరియు మ్యూచువల్ ట్రాన్స్ఫర్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.తమ న్యాయమైన హక్కుల కోసం ప్రశ్నిస్తున్న ఉద్యోగులను టెర్మినేషన్ పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని అన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా సంవత్సరాల తరబడి సేవలు చేయిస్తున్న కాంట్రాక్టు విధానంపై ప్రభుత్వం పునరాలోచించాల్సిన అవసరం ఉందన్నారు.
కాంట్రాక్టు ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు న్యాయమైనవేనని, వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు.వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించి, సమ్మెను ముగిసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## మౌంజీపాడు,పడమర విప్పర్రు పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ-2 రామకృష్ణ

**పెంటపాడు అక్టోబర్ 07 (మీ వార్త ప్రతినిధి)** మండలంలోని పడమర విప్పర్రు, మౌంజీపాడు లోని పాఠశాలలను మండల విద్యాశాఖాధికారి-2 డా టీవీ రామకృష్ణ సోమవారం సందర్శించి అకడమిక్ ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, ఉపాధ్యాయుల బోధనా విధానాలను పరిశీలన చేశారు.పాఠశాల రికార్డులు, విద్యార్థుల ప్రగతిని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం ను పరిశీలించారు. వాటిపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు.



## అనంతగిరిలో ట్రిఫెడ్ ఎండీ ఆకస్మిక తనిఖీ.

కాఫీ రైతులతో ముఖాముఖి.






**అనంతగిరి,అక్టోబర్ 7 ( మీ వార్త )** అనంతగిరి మండలంలోని స్థానిక కాఫీ హబ్‌ను ట్రిఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజ్ మురుగన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.గిరిజన ప్రాంతాల్లో కాఫీ సాగు,మార్కెటింగ్ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు.ఈ తనిఖీల్లో భాగంగా ఎండీ రాజ్ మురుగన్ గిరిజన కాఫీ రైతులతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు.కాఫీ దిగుబడికి ముందు మరియు పంట చేతికి వచ్చిన తర్వాత ఎదురవుతున్న పరిస్థితులను,మార్కెటింగ్ సవాళ్లను రైతులను అడిగి తెలుసుకున్నారు.గిరిజన రైతులకు నాణ్యమైన శిక్షణ,సరైన గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో ఆయన వెంట అనంతగిరి ఏపీఎం శ్రీనివాస్,స్థానిక 'వెలుగు' కార్యాలయ సిబ్బంది మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.అధికారుల సమక్షంలో కాఫీ ప్రాసెసింగ్ కేంద్రాల పనితీరును కూడా ఆయన నిశితంగా పరిశీలించారు.

## కృష్ణా జిల్లా కలెక్టర్ ఆఫీసు లో వయోవృధులకు సన్మానం



**మచిలీపట్నం అక్టోబర్ 7(మీ వార్త ప్రతినిధి)** అంతర్జాతీయ వయోవృద్ధులు దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆఫీసు లో వయోవృధులకు సన్మానం జరిగినది.ఈ సందర్భంగా చిమటా ప్రసన్న ఆంజనేయులు సమాజం లో వయోవృధుల అనుభవం చాలా అవసరం ఉన్నదని ఆ అనుభవం ప్రభుత్వం మరియు ఈనాటి యువత ఉపయోగించుకోవాలని సూచించారు జాయింట్ కలెక్టర్ వారికి వయోవృద్ధుల సమస్యలు వివరించి వాటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్ ను కలిసిన వైసిపి మైనార్టీ నేత ఆయుబ్ ఖాన్



**పెడన, అక్టోబర్ 7 (మీ వార్త ప్రతినిధి)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిను మాజీ పెడన మున్సిపల్ కౌన్సిల్ పక్ష నాయకులు, వైసిపి మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకులు అయుబ్ ఖాన్ కలిశారు. ఈ మేరకు బుధవారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో వైయస్ జగన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ వైసిపి మైనార్టీ నేత అయుబ్ ఖాన్ తో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెడన నియోజకవర్గ ఇంచార్జ్ ఉప్పాల రమేష్(రాము )తో కలసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పెడన మున్సిపాలిటీలో చైర్మన్ సీట్ తో పాటు మెజార్టీ కౌన్సిలర్ సీట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. నియోజవర్గంలోని పెడన, గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో వైయస్సార్సిపి తరఫున పోటీ చేసే ఎంపీపీలు, జడ్పిటీసీలు సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడాలని పేర్కొన్నారు. నాయకులందరూ ఐకమత్యంగా ఉండి పెడన నియోజవర్గ స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని వైయస్ జగన్ సూచించారని అయుబ్ ఖాన్ తెలిపారు.

## దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే.

చినబాబు మాస్టారు పదోన్నతి సందర్భంగా ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు; కే లక్ష్మీ తులసి.

ప్రత్తిపాడు నియోజకవర్గం.



**ఏలేశ్వరం; అక్టోబర్ 7 (మీ వార్త విలేకరి)** ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని , దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు అని ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే లక్ష్మీ తులసి పేర్కొన్నారు. ఈ మేరకు ఇటీవలే పదవి ఉన్నత పొందిన ఎం చిన్నబాబు మాస్టారును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు నేటి బాలల భవిష్యత్తును తీర్చిదిద్దడం లో కీలకపాత్ర వహిస్తారన్నారు. సన్మాన గ్రహీత చిన్న బాబు మాస్టారు మాట్లాడుతూ, తోటి ఉపాధ్యాయులు సహకారంతో, వృత్తిపట్ల అంకితభావంతో పని చేసిన నాడు పదవి ఉన్నతి వాటి అంతట అవే వస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో , ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి లక్ష్మీ తులసి, ఎస్ ఎం సి చైర్మన్ శ్రీమతి దండగల చంద్రమ్మ , పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ బాలరాజు , వి శ్రీరామ్మూర్తి తదితర ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం మున్సిపాలిటీని 48 వార్డులు గా పునర్విభజన

ఆర్డీవో ఎం సూర్యారావు



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 07 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో విలీనం కాబడిన ఐదు గ్రామాలతో 2021లో సిద్ధం చేసిన ఓటర్ల జాబితా ఆధారంగా విభజించిన 40 వార్డులను, జనవరి 2026 ఓటర్ల జాబితా ఆధారంగా 48 వార్డులుగా పునర్విభజించేందుకు అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం. సూర్యారావు తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వార్డు, పంచాయతీ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ సూర్యారావు మాట్లాడుతూ, ఒక్కో వార్డుకు 2,510 మంది ఓటర్లు చొప్పున 10 శాతం కట్ ఆఫ్ తో ఓటర్ల జాబితాను సవరించి నివేదికను త్వరగా సిద్ధం చేయాలని సెక్రటరీలను ఆదేశించారు. వార్డు సరిహద్దులు సక్రమంగా గుర్తించి విభజన ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం ఎటువంటి ఇబ్బంది లేకుండా అవసరమైతే రాజకీయ పార్టీ లీడర్ల సలహాలు, సూచనలు తీసుకుని వార్డుల ఫైనల్ లిస్టు సిద్ధం చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఎం. ఏసుబాబు మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందులో తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ కూడా ఉందని, అందుకే వేగవంతంగా వార్డుల జాబితాను సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారన్నారు. తాడేపల్లిగూడెం మండలంలో కుంచనపల్లి, వెల్లటూరు, పడాల, ప్రత్తిపాడు, కొండ్రుప్రోలు అనే 5 గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడం వల్ల 48 వార్డులుగా విభజించి మొదటి విడత నివేదికను పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ భవాని బాబు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి. సీతారాం, మున్సిపల్ వార్డు సెక్రటరీలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# పైడా కళాశాలలో మైండ్ మేనేజ్‌మెంట్ పై వర్క్‌షాప్



**కాకినాడ/ పటవల అక్టోబర్ 7 (మీ వార్త ప్రతినిధి ):** పైడా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఆటానామస్) కాలేజీ లో బుధవారం బీటెక్ విద్యార్థుల కోసం "మైండ్ మేనేజ్‌మెంట్" అనే అంశంపై ఒకరోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సాఫ్ట్ స్కిల్స్ మరియు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్ వై. సురేష్ కుమార్ రిసోర్స్ పర్సన్‌గా హాజరై విద్యార్థులకు మైండ్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. ఈ వర్క్‌షాప్‌లో సానుకూల ఆలోచనలు, ఏకాగ్రత, భావోద్వేగ నియంత్రణ, ఒత్తిడి నిర్వహణ, సమయ నిర్వహణ, ఆత్మవిశ్వాసం మరియు ప్రతికూల ఆలోచనలను అధిగమించే విధానాలపై విద్యార్థులకు వివిధ అంశాలను వివరించారు. విద్యార్థులు తమ మనస్సును సానుకూలంగా నిర్వహించుకోవడం ద్వారా విద్యలోనే కాకుండా వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలో కూడా మంచి ఫలితాలను సాధించవచ్చని రిసోర్స్ పర్సన్ సూచించారు. వర్క్‌షాప్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ పైడా శ్రీరామ్, డీన్ డా. వీరభద్రరావు, ప్రిన్సిపాల్ డా.పి వి వి సూర్య ప్రకాష్, వైస్ ప్రిన్సిపాల్ కె రవికుమార్, విభాగధిపతి శ్రీమతి ఎమ్ జ్యోతి, అధ్యాపకులు శ్రీమతి డా ఎన్.లక్ష్మి, ఎన్ మాధవిలత తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెంలో మొక్కలు నాటిన ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 07 (మీ వార్త ప్రతినిధి)** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) ఆధ్వర్యంలో 100 రోజుల సేవా కార్యక్రమాల్లో భాగంగా తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు చేతుల మీదుగా మొక్కలు నాటారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. ఎల్ నినో ప్రభావంతో పర్యావరణంలో మార్పులు వచ్చాయని, అందరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.జిల్లా అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నున్న సుందర్రావు మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షులు సొంత నిధులతో రూ.70 లక్షలతో పేద విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, మహిళలకు కుట్టుమిషన్లు, గ్రైండర్లు పంపిణీ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మంద పద్మావతి, కార్యదర్శి సొలస ప్రసాద్, గుప్తా, నాగేంద్రకుమార్, పేర్రాజు గుప్తా, శ్రీనివాస రావు, సూరిబాబు, రమేష్, ఐబీఎఫ్ అత్తిలి మండలం అధ్యక్షులు కార్యకర్తలు, రాష్ట్ర జిల్లా మహిళా సభ్యులు,తదితరులు పాల్గొన్నారు. పాఠశాలకు కంప్యూటర్ ఇస్తానని రాష్ట్ర అధ్యక్షులు హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కోనా శ్రీనివాసరావు ని ఘనంగా సత్కరించారు.

# పెంటపాడులో 21వ రోజుకు చేరిన వీఆర్ఏల సమ్మె

సంఘీభావం తెలిపిన పెంటపాడు సిపిఐ మండల శాఖ



**పెంటపాడు, అక్టోబర్ 06 (మీ వార్త ప్రతినిధి)** పెంటపాడు మండల వీఆర్ఏలు సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా సోమవారం 21వ రోజు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 100 సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వీఆర్ఏల సమ్మెకు సిపిఐ పెంటపాడు మండల శాఖ కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, పార్టీ సీనియర్ నాయకులు వంక అప్పారావు వీఆర్ఏలకు మద్దతుగా తమ సంఘీభావాన్ని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే వీఆర్ఏ ల సమస్యలను పరిష్కరించి వారి అభ్యున్నతికి తోడ్పడాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏ లు తమ ప్రధాన డిమాండ్లను వెల్లడించారు. సంఘం పెంటపాడు మండలం అధ్యక్షుడు కే మధు మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని, నామినీగా పనిచేస్తున్న వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని కోరారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల వీఆర్ఏల అధ్యక్షుడు కె. మధు, ఎం. సువర్ణరాజు, బి. పాపయమ్మ, కె. సుబ్బలక్ష్మి తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి మానవత సంస్థ ఆర్థిక సాయం



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 06 (మీ వార్త ప్రతినిధి)** పట్టణానికి చెందిన సన్నిధి రమేష్ అనే వ్యక్తి బ్రెయిన్ సంబంధిత వ్యాధితో గత కొంతకాలంగా తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ దృష్టికి వచ్చింది. దీంతో తాడేపల్లిగూడెం మానవత కమిటీ తరపున సోమవారం రూ.10,000 ల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు కర్రీ రాజారావు, పైడికొండల సింధు, జినపనేని రాజేంద్రకుమార్, చేకూరి బంగార్రాజు, వూడిముడి శ్రీనివాసరాజు, బురిడీ సతీష్, మిరియాల కిషోర్, యర్రా ఆంజనేయస్వామి, గట్టిం నవీన్, బొడ్డు అరుణ, జంగా రామ్ రాయ్, ప్రశాంతి, జక్కిలింకి రామకృష్ణ, బి. రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఎంపీడీవో కి వినతి



**కోరుకొండ అక్టోబర్ 7( మీ వార్త ప్రతినిధి)** కోరుకొండ గ్రామంలో సొంత ఇళ్లు లేని నిరుపేదలకు 3 సెంట్లు స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరుకొండ గ్రామ ప్రజలు బుధవారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి వినత పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటన ద్వారా తెలుపుతూ..తమ గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసినసెంటున్నర పట్టాలకు ఆవ భూమిలో చూపించిన స్థలాలు మాకు వద్దని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు3 సెంట్లు స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరుకొంటున్నామన్నారు.సుమారు 20 సశీవత్సరాలుగా కోరుకొండ గ్రామానికి చెందిన సొంత ఇళ్లు లేని నిరుపేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సొంత ఇంటి విషయంలో అన్యాయం జరుగుతుదని, ఎన్నో రాజకీయ పార్టీలు, ప్రభుత్వ అధికారాలు మారినప్పటికీ, మా గ్రామంలో నిరుపేదలకు సొంత ఇంటి స్థలం అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ సమస్య పరిష్కారం కోసం మేము ఎన్నోసార్లు అధికారులను కలిసి వినతులుసమర్పించినప్పటికీ, సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదన్నారు. ప్రస్తుతంమాకుకేటాయించిన స్థలాల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను,మా కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దయచేసి పరిగణనలోకి తీసుకొని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు3 సెంట్లు స్థలాన్ని కేటాయించి, అందులో ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నామన్నారు. మా సమస్యను మానవతా దృక్పథంతో పరిశీలించి, అర్హులైన నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయమని వినమ్రంగా కోరుతున్నామన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ మణికంఠేశ్వర్.



**జీలుగుమిల్లి.( మీ వార్త ప్రతినిధి)** జాతీయ గై యిటర్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుధవారం తాటి ఆకులగూడెం ఎంపీపీ స్కూల్ జీలుగుమిల్లి జడ్పీ హైస్కూల్ రామన్నపాలెం ఎంపీపీ స్కూల్ వద్ద అయోడిన్ లోపం వలన వచ్చు సమస్యలు గొంతు వలన వచ్చే ఇన్ఫెక్షన్ సంబంధించి డాక్టర్ మణికంఠేశ్వర్ విద్యార్థులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.9 మంది విద్యార్థులకు యూరిన్ శాంపిల్స్ మరియు విద్యార్థులు ఇంటిదగ్గర వాడుతున్న సాల్టు శాంపిల్స్ ను సేకరించారు. వీటిని ఏలూరు జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయానికి పంపించడం జరుగుతుందని డాక్టర్ మణికంఠేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసరాజు. పీహెచ్ఎన్ నాగమణి. హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్. ఏఎన్ఎం సుబ్బలక్ష్మి. ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు. .

# కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు ప్రజా సంఘాల మద్దతు

2వ రోజు కొనసాగుతున్న దీక్షలు





**చింతూరు, అక్టోబర్ 7 మీ వార్త విలేకరి** : ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పోలవరం జిల్లా,చింతూరు ఐ టి డి ఏ ఎదురుగా వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు 2వ రోజు ప్రారంభించడం జరిగింది,ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ పరిధిలో ఉన్న 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో ఉన్న సిబ్బంది అలాగే 2 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో పని చేస్తున్న సిబ్బంది దాదాపుగా 116 మంది సభ్యులు పాల్గొన్నారు.కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి.అప్పటి వరకు వంద శాతం గ్రాస్ సాలరీ ఇవ్వాలి.అనేక రకాల న్యాయమైన డిమాండ్లు తో నిరహార దీక్షలు చేస్తున్నట్లు తెలిపారు,ఐదు సార్లు ప్రభుత్వం తో చర్చలు జరిపినప్పటికీ సానుకూలంగా స్పందన రాకపోవడం వలన తప్పని పరిస్థితిలో సమ్మె చేయాల్సిన అవసరం వచ్చిందని ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మద్దతుగా ఆదివాసి ఉద్యమ నాయకులు సొంది వీరయ్య,ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు టి బుచ్చిరాజు,ఎస్ నారాయణ,ఎస్ సుబ్బయ్య,మరియు సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్,గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్





**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 06 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం కృష్ణాయపాలెం, నవాబుపాలెం గ్రామాలలో నిర్వహించిన పేదల సేవలో 2.0 కార్యక్రమం, రైతులకు పట్టాదారు పాస్‌బుక్‌ల పంపిణీ మరియు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం సోమవారం తహసీల్దార్ ఎం. సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు పట్టాదారు పాస్‌బుక్‌లను పంపిణీ చేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సంబంధించిన సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం సామూహిక శ్రీమంతాలను నిర్వహించి ఎమ్మెల్యే చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు చీర, సారే, పసుపు, కుంకుమ, గాజులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వి. చంద్రశేఖరం, జనసేన పార్టీ మండల అధ్యక్షులు, నవాబుపాలెం సొసైటీ చైర్మన్ అడపా ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షుడు పరిమి రవికుమార్, కృష్ణయ్య పాలెం మాజీ సర్పంచ్ బేతపూడి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ దేవళ్ల సుబ్బారావు, నవాబుపాలెం మాజీ సర్పంచ్ మద్దుకూరి ధనరాజు, కొత్తూరు మాజీ ఎంపీటీసీ ఉప్పు నరసింహమూర్తి, కూటమి నాయకులు వాడపల్లి సుబ్బరాజు, పాతూరి రాంప్రసాద్ చౌదరి,మద్దిపాటి ధర్మేంద్ర, పసుమర్తి రామ లక్ష్మణ్, సిడిపిఓ టివిఎల్ సరస్వతి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సిహెచ్ దుర్గా భవాని, కే శ్రీదేవి,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# నరసాపురం మున్సిపల్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ



**నరసాపురం అక్టోబర్ 7 మీ వార్త జిల్లా ప్రతినిధి.** నరసాపురం మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కార్యాలయంలోని సిబ్బంది హాజరును పరిశీలించిన ఆయన.. ఎవరెవరు ఏయే విధులు నిర్వర్తిస్తున్నారనే విషయాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. పౌర సేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం వహించకూడదని, ప్రజల పట్ల జవాబుదారీతనంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఇంజనీర్ కోల అన్నారెడ్డికి ఘన సన్మానం.

**కరీంనగర్** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఇంజనీర్ కోల అన్నారెడ్డి ని అభినందిస్తూ నేడు అచీవర్స్ యాక్టివ్ హై స్కూల్, కరీంనగర్లో ఘనంగా సన్మానించారు.అచీవర్స్ యాక్టివ్ హై స్కూల్ మరియు అలయన్స్ క్లబ్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోల అన్నారెడ్డి ని శాలువాతో సత్కరించి, ఆయన సాధించిన విజయానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సమాజ సేవలో మరింత ముందుకు సాగుతూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెర్మాల వెంకటేశ్వర్లు, చెర్మాల పల్లవి, పవన్ కుమార్



## దశరథ మహారాజుగా అరుణ్ గోవిల్.. 'రామాయణం' నుంచి ఫస్ట్ లుక్!

బాలీవుడ్ దర్శకుడు నితేష్ తివారీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' నుంచి తాజాగా మేకర్స్ మరో ఆసక్తికర అప్‌డేట్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో అయోధ్య రాజు దశరథుడిగా నటిస్తున్న సీనియర్ నటుడు అరుణ్ గోవిల్ పోస్టర్‌ను చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. గతంలో రామానంద్ సాగర్ తెరకెక్కించిన ఐకానిక్ టీవీ సీరియల్ 'రామాయణ్'లో రాముడి పాత్రలో నటించి దేశవ్యాప్తంగా అపారమైన గుర్తింపు తెచ్చుకున్న అరుణ్ గోవిల్, దశాబ్దాల తర్వాత మళ్లీ అదే రామాయణ కథలోకి రావడం విశేషం. ఒకప్పుడు ఒక తరానికి రాముడిని పరిచయం చేసిన ఆయన, ఇప్పుడు అయోధ్య రాజుగా రామాయణ ప్రపంచంలోకి తిరిగి వస్తున్నారు. దశరథుడిగా అరుణ్ గోవిల్ అంటూ చిత్రబృందం రాసుకొచ్చింది. ఈ పోస్టర్‌లో 68 ఏళ్ల అరుణ్ గోవిల్ రాజసంగా అయోధ్య సింహాసనంపై కూర్చున్నట్లుగా కనిపించారు. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తుండగా, అరుణ్ గోవిల్ కీలకమైన దశరథ మహారాజు పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా మొదటి భాగం నవంబర్ 6, 2026న దీపావళి కానుకగా విడుదల కానుండగా, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషలతో పాటు ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ ఈ చిత్రం విడుదల కానుంది.



## బేబీ బంప్‌తో సమంత స్టన్నింగ్ లుక్.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలు!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సోషల్ మీడియాలో మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. తాజాగా ఆమె పంచుకున్న గ్లామరస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రత్యేకమైన ఫ్యాషన్ లుక్‌లో సమంత ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా బ్లాక్ కేప్-స్టైల్ టాప్, మెరిసే సీక్విన్ స్కర్ట్‌లో ఆమె కనిపించిన తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. సమంత తాజా ఫోటోషూట్‌లో బ్లాక్ సాటిన్ హై-నెక్ టాప్ ధరించారు. దానికి ఫ్లోర్ లెంగ్త్ కేప్ స్లీవ్స్ జోడించడంతో ఆమె లుక్‌కు మరింత రాయల్ టచ్ వచ్చింది. డార్క్ బ్రాంజ్, బ్లాక్ సీక్విన్ డిజైన్‌తో ఉన్న హై-వెయిస్ట్ స్కర్ట్ ఈ మొత్తం లుక్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సింపుల్‌గా ఉన్నప్పటికీ ఎంతో స్టైలిష్‌గా కనిపించేలా ఈ లుక్‌ను రూపొందించారు. సమంతకు సంబంధించిన స్టైలింగ్, ఆభరణాలు, హెయిర్‌స్టైల్, మేకప్ మొత్తం కలిసి ఫోటోషూట్‌కు మరింత గ్లామర్‌ను తీసుకొచ్చాయి. తాజా ఫొటోల్లో సమంత తనదైన కాన్ఫిడెంట్ స్టైల్‌తో కనిపించారు. ఆమె ఫొటోలు సోషల్ మీడియాలోకి వచ్చిన వెంటనే అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. సమంత కొత్త లుక్ చాలా అందంగా ఉందంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం సమంతకు సంబంధించిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఆమె ఫ్యాషన్ సెన్స్, స్టైలిష్ లుక్‌పై అభిమానులు ప్రత్యేకంగా కామెంట్లు చేస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. నటిగా మాత్రమే కాకుండా నిర్మాణ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఆమె నిర్మాణంలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రంపై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అదే సమయంలో 'సెలబ్రిటీ మాస్టర్ చెఫ్ తమిళం' కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరిస్తూ.. మరోవైపు 'రక్త బ్రహ్మాండ్' అనే వెబ్ సిరీస్‌లోనూ భాగమవుతున్నారు. దీంతో వ్యక్తిగత విషయాలతో పాటు వరుస ప్రాజెక్టులతోనూ సమంత ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తున్నారు.




## సంక్రాంతి రేసు నుంచి 'విశ్వంభర' ఔట్.. మార్చిలో మెగాస్టార్ డబుల్ ట్రీట్!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో రూపొందుతున్న ఈ విజువల్ వండర్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తికావడంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా తుది దశకు చేరుకున్నాయి. అయితే ఈ సినిమా ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే విషయంలో కొంతకాలంగా కొనసాగుతున్న సస్పెన్స్‌కు త్వరలోనే తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం.. 'విశ్వంభర'ను 2027 మహాశివరాత్రి సందర్భంగా మార్చి నెలలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వాస్తవానికి 'విశ్వంభర' ఎప్పుడో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. కానీ ఇది సోషియో ఫాంటసీ కథ కావడంతో సినిమాలోని విజువల్స్, గ్రాఫిక్స్ అత్యంత సహజంగా, అద్భుతంగా కనిపించాలనే ఉద్దేశంతో మేకర్స్ ఎక్కువ సమయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదనే ఉద్దేశంతో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో పనులు చేయించినట్లు సమాచారం. క్వాలిటీ విషయంలో రాజీపడకపోవడం వల్లే సినిమా విడుదలలో ఆలస్యం జరిగినట్లు టాక్. ప్రస్తుతం సినిమా తుది కాపీకి సంబంధించిన పనులు పూర్తయినప్పటికీ.. భారీ స్థాయి చిత్రానికి సరైన విడుదల తేదీ, సోలో రిలీజ్ అవకాశాన్ని చూసుకుంటున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మెగాస్టార్ చిరంజీవి సినిమాలకు సంక్రాంతి సీజన్ ప్రత్యేకమైనది. దీంతో 'విశ్వంభర' కూడా 2027 సంక్రాంతి బరిలోకి వస్తుందని గతంలో ప్రచారం జరిగింది. అయితే అదే సమయంలో చిరంజీవి-బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మరో భారీ చిత్రం 'కాకా'ను జనవరి 13న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఒకే హీరో నటించిన రెండు భారీ చిత్రాలు ఒకే పండుగ సీజన్‌లో విడుదలైతే కలెక్షన్ల పరంగా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. దీంతో రెండు సినిమాల మధ్య పోటీ లేకుండా 'విశ్వంభర'ను సంక్రాంతి రేసు నుంచి తప్పించి మార్చిలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. 'విశ్వంభర'ను మహాశివరాత్రి సీజన్‌కు తీసుకురావడం వెనుక మరో కారణం కూడా ఉందని తెలుస్తోంది. ఫాంటసీ కథాంశం, దైవిక అంశాలతో తెరకెక్కుతున్న ఈ సినిమాకు శివరాత్రి పండుగ వాతావరణం మరింతగా కలిసొస్తుందని చిత్రబృందం భావిస్తున్నట్లు సమాచారం.అదే జరిగితే సంక్రాంతికి 'కాకా'తో సందడి చేయనున్న చిరంజీవి.. కేవలం రెండు నెలల వ్యవధిలోనే మార్చిలో 'విశ్వంభర'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఒకే ఏడాది తొలి మూడు నెలల్లోనే మెగాస్టార్ నుంచి రెండు భారీ చిత్రాలు విడుదల కానుండటం అభిమానులకు డబుల్ ట్రీట్‌గా మారనుంది.



## 'ఆయా షేర్' వీడియో సాంగ్ విడుదల.. ఈ పాటతోనే 'ది ప్యారడైజ్'చిత్రానికి భారీ హైప్!

నేచురల్ స్టార్ నాని హీరోగా, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'ది ప్యారడైజ్'. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమా విడుదలకు ముందే పాటలు, మాస్ ఎలివేషన్స్‌తో 'ది ప్యారడైజ్' సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.ఇక ఈ చిత్రానికి సంబంధించిన తొలి పాట 'ఆయా షేర్' ఇప్పటికే ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుంది యూట్యూబ్‌తో పాటు డిజిటల్ వేదికలపై కూడా ఈ సాంగ్ అనేక రికార్డులు సాధించింది. దీంతో పాటు 'ది ప్యారడైజ్' మ్యూజికల్ ప్రమోషన్స్‌లో ఈ పాట కీలకంగా మారింది. తాజాగా ఈ పాటకి సంబంధించిన ఫుల్ వీడియో విడుదల చేశారు. ఈ పాటలోని నాని సిగ్నేచర్ స్టెప్పులకి ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు. 'ఆయా షేర్' పాటకు అనిరుధ్ రవిచందర్ అందించిన హై-వోల్టేజ్ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కాసర్ల శ్యామ్ రాసిన ఎనర్జిటిక్ సాహిత్యానికి అద్దుల జంగిరెడ్డి, అర్జున్ చాందీ తమదైన శైలిలో గాత్రాన్ని అందించారు. పాటలోని క్యాచీ ట్యూన్, పవర్‌ఫుల్ బీట్స్, మాస్ కొరియోగ్రఫీ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి.యూత్, కాలేజీ విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకుల్లో ఈ పాటకు మంచి క్రేజ్ ఏర్పడింది. సోషల్ మీడియా రీల్స్ నుంచి పబ్లిక్ ఈవెంట్స్, వేడుకల వరకు 'ఆయా షేర్' సందడి కనిపించింది. ముఖ్యంగా పాటలోని బీట్స్, హుక్ స్టెప్పులు అభిమానులను ఆకట్టుకోవడంతో ఇది సెలబ్రేషన్ సాంగ్‌గా మారిపోయింది. 'దసరా' వంటి ఊరమాస్ విజయాన్ని అందించిన శ్రీకాంత్ ఓదెల.. 'ది ప్యారడైజ్'లో నానిని మరింత రగ్గడ్, పవర్‌ఫుల్ పాత్రలో చూపించారు. నాని లుక్, బాడీ లాంగ్వేజ్, మేనరిజమ్స్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. ఇప్పటివరకు కనిపించని విధంగా నాని కొత్త అవతార్‌లో కనిపించడం సినిమాపై అంచనాలు మరింత పెంచింది. కాయాదు లోహర్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, రాఘవ్ జుయల్, బాబు మోహన్, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రల్లో నటించారు.